ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -25 పేజీలు - 08 వెల - 04/- గురువారం08 జనవరి 2026

## గోదావరి మిగులు జలాలపై
# రాజకీయాలు తగవు

**తెలుగుజాతి ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి**

**రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడడం సరికాదు**

**దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి**

**దేవాదులకు తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు**

**జగన్ వల్లనే మరో ఆరేళ్లు వెనక్కి పోయిన పోలవరం**

**జగన్ అవినీతి కేసులపై విచారణకు 30 ఏళ్లు పట్టవచ్చు**

**ప్రాజెక్ట్ పనులు పరిశీలించాక...మీడియాతో చంద్రబాబు**






**ఏలూరుజనవరి 7 ఆంధ్ర ప్రగతి**

గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నట్లు వెల్లడించారు. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదన్నారు. భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. ం

మిగతా 2లో...

## అమరావతికి చట్టబద్ధత
# కల్పించండి.

**అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి**

**జీ-రామ్-జీ పథకం నిధుల వాటాపై వెసులుబాటు కల్పించాలని విన్నపం**

**60:40 నిష్పత్తితో రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని వివరణ**

**రాష్ట్రానికి కేంద్ర సహకారం కొనసాగించాలని కోరిన ముఖ్యమంత్రి**



న్యూఢిల్లీ:**జనవరి 7 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించిన ఆయన, అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని ప్రధానంగా విజ్ఞప్తి చేశారు.

మిగతా 2లో...

## రేవంత్ రెడ్డి సోదరుడికి
# సిట్ నోటీసులు

**తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త పరిణామాలు**

**విచారణకు రావాలంటూ కొండల్ రెడ్డికి సిట్ నోటీసులు**

**బీఆర్ఎస్ హయాంలో కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేసినట్టు దర్యాప్తులో తేలిన వైనం**




**జనవరి 7 ఆంధ్ర ప్రగతి**

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత సోదరుడు కొండల్ రెడ్డికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (ూ×ు) నోటీసులు పంపింది. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసులో అధికారులు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి విపక్ష నాయకుడిగా ఉన్న రోజుల్లో కొండల్ రెడ్డి ఫోన్‌ను ట్యాప్ చేశారని దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలం తీసుకోవడం కోసం విచారణకు పిలుస్తున్నారు.**మిగతా 2లో...**


# 24 గంటల్లో 28.95 లేన్-కిలోమీటర్ల రోడ్డు

**విజయవాడ-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వే..**

**ఏపీలో ఎన్‌హెచ్ఏఐ రెండు గిన్నిస్ రికార్డులు**

**ఇది భారత్, ఏపీకి గర్వకారణమని సీఎం చంద్రబాబు వ్యాఖ్య**

**ఈ మార్గంతో సగానికి తగ్గనున్న అమరావతి-బెంగళూరు ప్రయాణ సమయం**



## భూ మాతను రక్షించుకుంటూ
# రైతుల ఆదాయం పెంచాలి

**అటవీ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

- ఉద్యాన సాగులో వైవిధ్యం భూమికి రక్షణ కవచం లాంటిది
- విభిన్న రకాల పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలి
- 50 శాతం గ్రీన్ కవర్ అమలులో ఉద్యాన శాఖ పాత్ర కీలకం

**అమరావతి జనవరి 7 ఆంధ్ర ప్రగతి**

భూ మాతను రక్షించుకుంటూ, రైతుల ఆదాయం పెంచే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పండ్ల తోటల్లో విభిన్న జాతుల మొక్కలు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచడంతోపాటు వాతావరణాన్ని రక్షించుకోవచ్చని తెలిపారు. బుధవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళికలపై అటవీ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు.మిగతా 2లో...




## సీఎం కప్ క్రీడల పోస్టర్ ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి




హైదరాబాద్,**జనవరి 7 ఆంధ్ర ప్రగతి** సీఎం కప్-2025 సెకండ్ ఎడిషన్ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, సోనీబాల తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి, 28 నుంచి31 వరకు మండలస్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి. మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.



## కుక్క ఏ మూడ్ లో ఉందో
# ఊహించలేం

**సుప్రీం ధర్మాసనం**

**కరిచినా, కరవకున్నా కుక్కల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వ్యాఖ్య**

**వీధుల్లో, స్కూల్స్, విద్యా సంస్థల పరిసరాల్లో కుక్కలు ఉండాల్సిన అవసరమేంటని ప్రశ్న**

వీధి కుక్కలు ఎప్పుడు కరుస్తాయనే విషయం ఎవరూ ఊహించలేరని, వాటి మూడ్ ను అర్థం చేసుకోలేరని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ వాహనాలకు అడ్డుపడి ప్రమాదాలకు కారణమవుతున్నాయని

# హైకోర్టులో వైసీపీ పిల్

**మెడికల్ కాలేజీల పీపీపీ అంశంలో కీలక మలుపు..**

**పీపీపీ ద్వారా 17 కాలేజీలను నిర్వహించేందుకు సిద్ధమైన ప్రభుత్వం**

**ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడిపించాలని హైకోర్టులో వైసీపీ పిల్**

**అమరావతి జనవరి 7 ఆంధ్ర ప్రగతి**

ఏపీలోని 17 మెడికల్ కళాశాలలను పీపీపీ ద్వారా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వీటిని పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడిపించాలని కోరుతూ ఏపీ హైకోర్టులో వైసీపీ పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పిల్) దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై ఇవాళ న్యాయస్థానం విచారణ చేపట్టనుంది.మిగతా 2లో...



## అభివృద్ధి కోసమే
# తక్కువ ధరలకు భూములిచ్చాం

**జగన్ ఐదేళ్ల కాలయాపనతో రాజధానికి గ్రహణం**

**విశాఖను వాణిజ్యనగరంగా అభివృద్ధి చేస్తున్నాం**

**యువతకు ఉద్యోగాల కల్పన కూడా మా లక్ష్యం**

**మీడియా సమావేశంలో మంత్రి లోకేశ్ స్పష్టం**

విశాఖపట్నం**జనవరి 7 ఆంధ్ర ప్రగతి**

అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేక పోయిందని ఏపీ ఐటిశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మూడు రాజధానులంటూ ఐదేళ్ల కాలయాపన కారణంగా రాజధాని లేకుండా చేశారని అన్నారు. భూములు ఇచ్చిన రైతులను ఆగం చేశారనిమిగతా 2లో...



# గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

(మొదటి పేజీ తరువాయి)
ఆర్టీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారని సూచించారు. ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా అని ప్రశ్నించారు. ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుందని చంద్రబాబు అన్నారు.. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్దాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు. సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయన్నారు. గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే డయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం అని సీఎం అన్నారు. వైఎస్ జగన్ పాలనలో జరిగిన వివిధ అక్రమాలపై విచారణకు సుదీర్ఘ సమయం పడుతుంది.. దీనికి సుమారు 30 సంవత్సరాలు పట్టే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. జగన్ అక్రమాలు ఒకటి, రెండు కాదు.. ఆయన పాలనలో వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చేశారని వ్యాఖ్యానించారు.. అయితే, ఈ కేసులను విచారిస్తూ కాలయాపన చేయలేం అని స్పష్టం చేశారు చంద్రబాబు.. 2019లో ప్రభుత్వం మారిన నాటి నుంచి పోలవరం ప్రాజెక్టుకు అన్ని నష్టాలే జరిగాయి.. ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ కాపాడుకోవడానికి కనీస జాగ్రత్తలు తీసుకోలేకపోయారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు.. ఆరు సంవత్సరాల కంటే ముందే ప్రారంభం కావాల్సిన ప్రాజెక్ట్ గత ప్రభుత్వ తప్పిదాలతో మరొక 6 ఏళ్లు ఆలస్యం అవుతుందన్న ఆయన.. బట్రెస్ డ్యామ్ పూర్తయ్యింది.. గ్యాప్ 1 జూన్ కి పూర్తి కావాలని లక్ష్యం పెట్టుకున్నాం.. గ్యాప్ 2 పనులు 2027 జూన్ నాటికి పూర్తి అవుతాయి.. 41.15 మీటర్ల వరకు ప్రాజెక్ట్ జనవరి 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం అని వెల్లడించారు. మరోవైపు, ప్రాజెక్టులపై అన్యాయం జరుగుతుందని పర్యటనలు చేస్తే నన్ను గతంలో అరెస్ట్ చేశారని గుర్తు చేసుకున్నారు చంద్రబాబు.. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత నాకంటే గౌరవం పొందినవాళ్లు లేరన్నారు చంద్రబాబు.. ఇంకుడు గుంతలు తవ్విస్తే నన్ను ఎగతాళి చేశారు.. కానీ, గ్రౌండ్ వాటర్ రీచార్జ్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేశాం.. ఇపుడు గ్రౌండ్ వాటర్ పెరగం చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు.. భూమినే జలాశయంగా చేసుకోవాలి అని సూచించారు.. రైతుల ఆత్మహత్యల మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ఆత్మహత్య చేసుకోవడం కరెక్ట్ కాదు. సమస్యలను తగిన విధంగా పరిష్కరించడం అవసరమని అన్నారు సీఎం చంద్రబాబు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భూ మాతను రక్షించుకుంటూ రైతుల ఆదాయం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)ద
గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ అంశాలపై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చర్యల్లో భాగంగా ఈ సమావేశం జరిగింది. గ్రీన్ కవర్ పెంపులో ఉద్యాన శాఖ పాత్ర, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం తదితర అంశాలపై ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధన అంశాలను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకోసం అన్ని ప్రభుత్వ రంగ శాఖలు అటవీ శాఖతో సమన్వయంతో ముందుకు వెళ్లాలి. గ్రీన్ కవర్ ఏర్పాటులో ఉద్యానవన శాఖ పాత్ర కీలకం. ఉద్యాన పంటల సాగులో వైవిధ్యం తీసుకురావడం ద్వారా అటు రైతుకీ, ఇటు భూమికీ ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలి. ఒకే పంటలో వివిధ రకాల జాతుల మొక్కలు అంతర పంటలుగా సాగు చేసే విధంగా రైతులను పోత్సహించాలి. సింథటిక్ మందుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించాలి. తద్వారా భూమికి చేవ పెరుగుతుంది. జీవవైవిధ్యాన్ని రక్షించుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, రైతు సాధికారిత సంస్థ ఎగ్జికూటివ్ డైరెక్టర్ విజయ్ కుమార్, నాచురల్ ఫార్మింగ్ సొసైటీ డైరెక్టర్ నివాసులు, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో 28.95 లేన్-కిలోమీటర్ల రోడ్డు

## విజయవాడ-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వే..

## ఏపీలో ఎన్‌హెచ్ఏఐ రెండు గిన్నిస్ రికార్డులు

**అమరావతి జనవరి 7 ఆంధ్ర ప్రగతి**
బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంలో భాగంగా ఏపీలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఛీనాఞ×) రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సృష్టించింది. ఇది భారత్‌కు, ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని సీఎం చంద్రబాబు తెలిపారు.

"బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ (ఛీఎ-544+)లో వీ/ం రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఛీనాఞ× 24 గంటల్లోనే 28.95 లేన్-కిలోమీటర్ల పొడవున, 10,675 మెట్రిక్ టన్నుల తారు కాంక్రీట్‌ను నిరంతరాయంగా వేసి రెండు గిన్నిస్ రికార్డులను నెలకొల్పింది" అని సీఎం చంద్రబాబు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ దార్శనికత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నాయకత్వంలో ప్రపంచస్థాయి రహదారుల నిర్మాణం, ఇంజినీర్లు, కార్మికుల అసాధారణ నిబద్ధత వల్లే ఈ ఘనత సాధ్యమైందని ఆయన కొనియాడారు. ఇదే కారిడార్‌లోని ఇతర ప్యాకేజీలలో 2026 జనవరి 11 నాటికి మరో రెండు గిన్నిస్ రికార్డుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని, వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

భారత్‌మాల ఫేజ్-×× కింద చేపట్టిన ఈ ఆరు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం ఇటీవల వేగం పుంజుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నుంచి బెంగళూరుకు ప్రయాణ సమయం ప్రస్తుతం ఉన్న 11-12 గంటల నుంచి సుమారు 6 గంటలకు తగ్గనుంది. ఈ రహదారి ఏపీలోని గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కడప జిల్లాల మీదుగా కర్ణాటకలోకి ప్రవేశిస్తుంది.


మొత్తం 518 నుంచి 624 కిలోమీటర్ల పొడవున్న ఈ రహదారిని సుమారు రూ.19,200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఇందులో కోడికొండ నుంచి అద్దంకి/ముప్పవరం వరకు 342 కిలోమీటర్ల భాగం పూర్తిగా గ్రీన్‌ఫీల్డ్ కాగా, మిగిలిన భాగాన్ని బ్రౌన్‌ఫీల్డ్ పద్ధతిలో అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ఏపీ కనెక్టివిటీకి, సరుకు రవాణాకు కీలకం కానుంది.

# చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో

## వెనిజువెలా కొత్త అధ్యక్షురాలుకు ట్రంప్ హెచ్చరికలు

## కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా

వాషంగ్టన్ **జనవరి 7 ఆంధ్ర ప్రగతి**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండో దఫా పాలనలో విదేశాంగ విధానం ద్వారా తన ఆకాంక్షలను తీర్చుకునే పనిలో పడ్డారు. రాత్రికి రాత్రి వెనెజువెలాపై కమాండో దాడి జరిపి ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా అమెరికాకు తరలించి ట్రంప్ తన పంతం నెరవేర్చుకున్నారు. అంతటితో ఆగని ట్రంప్.. దక్షిణ అమెరికా దేశాన్ని మొత్తం తానే నియంత్రిస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్



ప్రభుత్వానికి ట్రంప్ కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. వెనెజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. అంతేకాదు, చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలని, ముఖ్యంగా హెవీ క్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. వెనెజువెలా చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే తాను పెట్టిన ఈ షరతులు పాటించాలని ట్రంప్ టీమ్ స్పష్టం చేసినట్లు ఏబీసీ న్యూస్ నివేదిక వెల్లడించింది. 'మొదట ఆ దేశం (వెనెజువెలా) చైనా, రష్యా, ఇరాన్, క్యూబాతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. రెండోది.. వెనెజువెలా చమురు ఉత్పత్తిలో అమెరికాతో ప్రత్యేక భాగస్వామిగా ఉండేందుకు, భారీ ముడి చమురు విక్రయాల్లో అమెరికాకు అనుకూలంగా ఉండేందుకు అంగీకరించాలి' అని ట్రంప్ టీమ్ షరతులు పెట్టినట్లు సదరు నివేదిక పేర్కొంది.

# 50 కోట్ల జిఎస్టీ పన్ను ఎగవేత

# ఆరెంజ్ ట్రావెల్స్ డైరెక్టర్ సునీల్ కుమార్ అరెస్ట్

## -ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ఎంపి చేతన్ కూడా అరెస్ట్

హైదరాబాద్,**జనవరి 7 ఆంధ్ర ప్రగతి** :జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతరాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. జనవరి 6న జరిగిన ఈ అరెస్టులు పన్ను మోసాల తీవ్రతను మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. మెసర్స్ ఆరెంజ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్‌పై తీవ్ర



ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వసూలు చేసిన రూ.28.24 కోట్ల జీఎస్టీని గడువు ముగిసిన మూడు నెలలు గడిచినా ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా అక్రమంగా దాచుకున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. అదే విధంగా, మెసర్స్ ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతన్ ఎన్ రూ.22 కోట్ల మేర నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసానికి సూత్రధారిగా వ్యవహరించినట్టు డీజీజీఐ గుర్తించింది. ఈ ఇద్దరిపై సీజీఎస్టీ చట్టం నిబంధనల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్టు అధికారులు తెలిపారు. సంఘటితంగా జరుగుతున్న పన్ను మోసాలపై నిరంతర ఒత్తిడి కొనసాగించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని డీజీజీఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ స్పష్టం చేసింది. పన్ను చెల్లింపుదారులు చట్టాన్ని గౌరవిస్తూ వ్యవహరించాలని, జీఎస్టీ ఎగవేతకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని డీజీజీఐ హెచ్చరించింది.

----------

# కుక్క ఏ మూడ్ లో ఉందో ఊహించలేం

(మొదటి పేజీ తరువాయి)
గుర్తుచేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీలో వీధి కుక్కలను షెల్టర్ హోంలకు తరలించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలపై దాఖలైన పిటిషన్ ను ధర్మాసనం ఈ రోజు విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. వీధుల్లో తిరిగే కుక్క కరుస్తుందని భావించినపుడు స్థానికులు అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. అధికారులు ఆ శునకాన్ని తీసుకువెళ్లి స్టెరిలైజ్ చేసి వదిలిపెడతారని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. స్టెరిలైజ్ చేశాక మనుషులను కరవకుండా వాటికి కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పడం మర్చిపోయినట్టున్నారని వ్యాఖ్యానించింది. మనుషులను కరవడం మాత్రమే కాదు.. వీధుల్లో కుక్కలు పరిగెత్తడం వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ధర్మాసనం గుర్తు చేసింది.

ప్రమాదం జరిగాక చికిత్స తీసుకోవడం కన్నా ముందే జాగ్రత్త పడడం మంచిదని ధర్మాసనం అభిప్రాయపడింది. వీధుల్లో, స్కూళ్లు, విద్యాసంస్థల చుట్టుపక్కల కుక్కలు సంచరించాల్సిన అవసరం ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. వీధుల్లో సంచరించే ప్రతీ కుక్క మనుషులను కరవకపోవచ్చు కానీ రోడ్లపై అవి అడ్డదిడ్డంగా పరుగులు పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం మాత్రం ఉందని ధర్మాసనం పేర్కొంది.

# అమరావతికి చట్టబద్ధత కల్పించండి..

(మొదటి పేజీ తరువాయి)
పోలవరం ప్రాజెక్టు పర్యటనను ముగించుకుని నేరుగా ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు, అమిత్ షాతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, అమరావతిని ఏపీ రాజధానిగా ఖరారు చేస్తూ పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టి చట్టబలం కల్పించాలని కోరారు. ఇలా చేయడం వల్ల రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని ఆయన వివరించారు.

అలాగే, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన 'జీ-రామ్-జీ' పథకంలోని నిబంధనలపైనా చంద్రబాబు చర్చించారు. ఈ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాను 60:40 నిష్పత్తికి మార్చడం వల్ల, ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని, ఈ విషయంలో ప్రత్యామ్నాయ ఆర్థిక వెసులుబాటు కల్పించాలని కోరారు.

ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అందిస్తున్న సహకారానికి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే తరహా మద్దతును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై కూడా ఇరువురు నేతలు సమీక్షించుకున్నారు.

# రేవంత్ రెడ్డి సోదరుడికి సిట్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)
ఇదే కేసులో మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలకూ నోటీసులు వెళ్లాయి. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్యలను కూడా రేపు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని పోలీసులు ఆదేశించారు. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండలరావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమారుడు సందీప్ రావులకు కూడా ఇలాంటి నోటీసులు జారీ అయ్యాయి.ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఉన్న అధికారులతో వీరిద్దరికి ఉన్న సంబంధాలపై సిట్ అధికారులు క్షుణ్ణంగా ఆరా తీయనున్నట్టు తెలిసింది. అదే సమయంలో ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో బాధితుడైన ముఖ్యమంత్రి సోదరుడు కొండల్‌రెడ్డి నుంచి కూడా మరింత సమాచారాన్ని తీసుకునే అవకాశమున్నదని సమాచారం. కొండల్‌రెడ్డి వద్ద ఈ వ్యవహారానికి సంబంధించి పలు కీలకాంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నదని తెలుస్తోంది. ఇక నవీన్‌రావు తండ్రి కొండల్‌రావు, ఎమ్మెల్యే కృష్ణారావు కుమారుడు సందీప్‌ల నుంచి కూడా జరిగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంపై తమకు అవసరమైన సమాచారాన్ని తీసుకోవడానికి అధికారులు ప్రశ్నావళిని సిద్ధం చేసుకొని ఉన్నారని సమాచారం. నిజానికి వీరిద్దరు కూడా బుధవారమే విచారణకు హాజరు కావాల్సి ఉండగా, కారణాంతరాల వల్ల తాము గురువారం వస్తామని సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది.

# హైకోర్టులో వైసీపీ పిల్

(మొదటి పేజీ తరువాయి)
ప్రజలకు ఉచితంగా, మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ఈ మెడికల్ కళాశాలలను తాము ఏర్పాటు చేశామని వైసీపీ తన పిటిషన్‌లో పేర్కొంది. ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థల జోక్యం ఉండకూడదని, అలా జరిగితే పేదలకు వైద్య విద్యా అవకాశాలు దూరమవుతాయని ఆ పార్టీ వాదిస్తోంది. అప్పటి ప్రభుత్వం ఈ కళాశాలల నిర్వహణకు బడ్జెట్ భారం లేకుండా చూసుకునేలా విధానాలు రూపొందించిందని, కొన్ని సీట్లను మాత్రమే డొనేషన్‌కు కేటాయించి ఆ ఆదాయాన్ని ఆసుపత్రుల అభివృద్ధికి వినియోగించేలా మార్గదర్శకాలు తయారు చేసిందని కోర్టుకు పిల్ లో వివరించింది.

పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లో ఈ కళాశాలలను నడిపిస్తే వైద్య విద్య మాత్రమే కాకుండా, సామాన్యులకు వైద్య సేవలు కూడా అందుబాటులో ఉండవని, అవి కొనుక్కోవాల్సిన పరిస్థితి వస్తుందని వైసీపీ తన పిల్‌లో ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం చెబుతున్నట్టు ఆర్థిక భారం ఎక్కువగా ఉందన్నది వాస్తవం కాదని, ఇందుకు సంబంధించి ప్రజల అభిప్రాయం తెలుసుకోవడానికి కోటి సంతకాలు సేకరించామని కూడా కోర్టుకు తెలిపింది.టెండర్ల ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని అనుబంధ పిటిషన్ కూడా దాఖలు చేసింది. ప్రతివాదులుగా రాష్ట్ర ప్రభుత్వం, ఏపీఎంఎస్ఐడీసీ, ఏపీ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, నేషనల్ మెడికల్ కౌన్సిల్‌లను వైసీపీ చేర్చింది.

# అభివృద్ధి కోసమే తక్కువ ధరలకు భూములిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)
మండిపడ్డారు. విశాఖపట్నంలో మీడియాతో లోకేశ్ మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం అని అన్నారు.. ప్రాజెక్టుల పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలంటే పెట్టుబడులను ఆకర్శించాల్సి ఉందన్నారు. అనేక కంపెనీలు పోటీపడి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్థిక రాజధాని విశాఖే కాబట్టి ఇక్కడ అభివృద్ధిపై ఫోకస్ పెట్టామని అన్నారు. అలాగే ఇక్కడ పెద్ద ఎత్తున ఐటి కంపెనీలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అందుకే ఇక్కడకి పెట్టుబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేదే కూటమి ప్రభుత్వ విధానం అని వివరించారు. సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టం అని లోకేశ్ స్పష్టం చేశారు. సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీసుకెళ్తే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు.. చెన్నైకు ఇవ్వొచ్చు. గతంలో పట్టిసీమ దండగని జగన్ అన్నారు. దాన్నే ఐదేళ్లు వాడుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. అందుకే పనుల్లో వేగం పెంచామని, అభివృద్ధిలో దూసుకు పోతున్నామని తెలిపారు. ఎపిని అగ్రభాగాన నిలబెట్టే క్రమంలో రాజీపడబోమని స్పష్టం చేశారు.

# అదుపులోకి వస్తున్న బ్లో ఔట్

## గ్రామాల్లో పరిస్తితి అదుపులోనే ఉంది -అంతా ఇళ్లకు చేరుకుంటున్నారు: కలెక్టర్

కోనసీమ,జనవరి7: మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్‌జీసీ సైట్ నుంచి ఎగసిపడుతున్న మంటలు నేడు కాస్త అదుపులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్ కీలక ప్రకటన చేశారు. పరిసరాల్లోని నాలుగు గ్రామాల్లో పరిస్థితి అదుపులో ఉందని అన్నారు. బ్లోఅవుట్ పరిసర ప్రాంతాల్లోని వారు తిరిగి తమ ఇళ్లకు రావొచ్చని తెలిపారు. ఆ ప్రాంతాలను వీడిన వారిలో 90 శాతం మంది ఇప్పటికే తిరిగొచ్చారని చెప్పారు. మంటల కారణంగా ఇప్పటివరకూ జరిగిన నష్టం వివరాలను కూడా అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ ఘటనపై ఓఎన్‌జీసీ డైరెక్టర్ కూడా విజయ్ సక్సేనా కూడా ఇటీవలే స్పందించారు. బ్లోఅవుట్ వల్ల ఎలాంటి ప్రమాదం లేదని చెప్పారు. మంటలను పూర్తి స్థాయిలో అదుపులోకి తెచ్చేందుకు వారం రోజులు పట్టొచ్చని కలెక్టర్ కూడా ఈ సందర్భంగా చెప్పారు.



## నంద్యాల జిల్లాలో బీజేపీ ఓబీసీ జిల్లా కమిటి ప్రకటన

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 07:**
నంద్యాల జిల్లాబిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు ఓబీసీ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు జక్కుల శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్ ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ మేకల బంగారయ్య ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆసనపురం చంటి రాష్ట్ర కార్యదర్శి అశోక్ పాల్గొనడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరిగింది. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగళి గోపి శ్రీనివాస్ సారథ్యంలో రాయలసీమ జోన్ లో నంద్యాల జిల్లా ఓబీసీ జిల్లా కమిటి నియామక ప్రక్రియ జరిగినది.

## నంద్యాలలో ఘనంగా హజ్ యాత్రికుల శిక్షణ తరగతులు.

### ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 07:** హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు అవసరమైన అవగాహన కల్పించేందుకు బుధవారం నాడు నంద్యాలలోని నేషనల్ పి.జి. కళాశాలలో 'హజ్ యాత్రికుల శిక్షణ తరగతులు – 2026'ను ఘనంగా నిర్వహించారు. నంద్యాల మరియు కర్నూలు జిల్లాలకు చెందిన హజ్ యాత్రికుల కోసం ఈ ఉమ్మడి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షమ శాఖ మంత్రి అల్హాజ్ ఎన్ఎండి ఫరూక్,ఏపీ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి అల్హాజ్ ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ హజ్ యాత్రికులకు ప్రభుత్వం తరపున అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, యాత్రికులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని పవిత్ర యాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షంచారు.మౌలానా అల్హాజ్ డాక్టర్ ఖాజీ అబ్దుల్ మజీద్ సాహెబ్ నిజామీ (కర్నూలు) యాత్రికులకు హజ్ యాత్రలో పాటించవలసిన నియమాలు, ప్రార్థనల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహమ్మద్, నేషనల్ కాలేజీ సెక్రటరీ రఫీ అహ్మద్, టిడిపి రాష్ట్ర యువ నాయకుల ఎన్ఎండి ఫయాజ్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ మరియు పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు పాల్గొన్నారు.

## మీ భూమి మీ హక్కు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ.

### తాసిల్దార్ విజయశ్రీ



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జనవరి 07:**
మీ భూమి– మీ హక్కు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకములు పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు సిరివెళ్ల మండల పరిధిలోని గంగవరం గ్రామంలో పాసుపుస్తకముల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ విజయశ్రీ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం మీ భూమి మీ హక్కు రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామనీ తెలిపారు. అనంతరం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం చైర్మన్ గ్రామ మాజీ సర్పంచ్ చెన్నా రెడ్డి గారి జనార్దన్ రెడ్డి, తెలుగు గంగ జిల్లా చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ శివ లచ్చుమ్మ మరియు అశోక్ రెడ్డి గ్రామ వీఆర్వో, పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు,గ్రామ రైతులు తదితరులు హాజరయ్యారు.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో నంద్యాలలో ఈ నెల 9 న మెగా జాబ్ మేళా.

### నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 07:**నంద్యాల జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి భారీ :మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. బుధవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వికాస శిక్షణ ప్లేస్మెంట్ సంస్థల సహకారంతో ఈ నెల 9వ తేదీన శుక్రవా రం నంద్యాల పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో ఉన్న శ్రీ రామకృష్ణ పీజీ కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ జాబ్ మేళాలో దేశవ్యాప్తంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన టెక్ మహీంద్రా, టాటా ఎలక్ట్రానిక్స్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ప్రీమియర్ ఎనర్జీస్ వంటి దిగ్గజ సంస్థలు పాల్గొంటున్నాయనీ, మొత్తం 800 ఖాళీలను ఈ జాబ్ మేళా వేదిక ద్వారా భర్తీ చేయనున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.



# రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.!

**చివరి ఆయికట్టు వరకు సాగునీటిని అందిస్తున్నాం. -ప్రాజెక్టులను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.**

**ప్రాజెక్టులపై అవగాహన లేకుండా మాట్లాడడం తగదు. -వైకాపా నేతలపై మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా అధ్యక్షరాలు గౌరు చరిత రెడ్డి ఫైర్.**











**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 07:**
రాజకీయ ప్రయోజనాల కోసం వైకాపా నేతలు ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, కమిషన్ల కోసం ప్రాజెక్టుల నిర్మాణాలను గాలికొదిలేసిన వారికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షరాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.
బుధవారం నంద్యాలలోని టీడీపీ కార్యాలయంలో శ్రీశైలం, నందికొట్కూరు ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర రెడ్డి, గీతా జయసూర్యలతో కలిసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇసుక, మట్టి, మద్యం మాఫియాలపై ఉన్న శ్రద్ధ సాగునీటి ప్రాజెక్టులపై లేదని వారు మండిపడ్డారు. వెలుగోడు ప్రాజెక్టు ద్వారా ప్రతి అడుగును తడిపి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలగనూరు కరకట్ట మట్టిని సైతం వైకాపా హయాంలో అమ్ముకున్నారని ఆరోపించారు. కరకట్ట ప్రమాదంలో ఉన్నా పట్టించుకోకుండా తప్పుడు సమాచారం ఇచ్చారని, కూటమి ప్రభుత్వం వచ్చాక తక్షణ మరమ్మతులకు కోటి రూపాయలు, శాశ్వత పనుల కోసం ఇటీవల మరో రూ. 58 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే ప్రాజెక్టుల కోసం రూ. 6600 కోట్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ప్రాజెక్టులపై అవగాహన లేని వైకాపా నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.
ప్రాజెక్టుల అభివృద్ధిపై వైకాపా నేతలు చర్చకు సిద్ధమా అని బుడ్డా రాజశేఖర రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కుప్పం వరకు సాగునీరు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని వారు స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో నీటి సంఘాల చైర్మన్ రామలింగారెడ్డి, డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్ పాల్గొన్నారు.

# నంద్యాలలో అనిల్ పురిటి మరియు చిన్నపిల్లల హాస్పటల్ ప్రారంభం.

**- ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 07:**
నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్ బిగ్ సి మొబైల్ షోరూం ఎదురుగా బుధవారం "అనిల్ పురిటి మరియు చిన్నపిల్లల హాస్పిటల్" అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ప్రముఖ శిశువైద్య నిపుణులు డాక్టర్ పి. అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిని రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ప్రాంత ప్రజలకు, ముఖ్యంగా పసిబిడ్డలకు మరియు చిన్నపిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి ఈ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. అత్యాధునిక వసతులతో కూడిన ఇటువంటి ఆసుపత్రులు స్థానిక ప్రజలకు ఎంతో అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నీటి సంఘాల చైర్మన్ బనూరు రామలింగారెడ్డి, జైలాన్, మరియు పట్టణ ప్రముఖులు, వైద్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కడప ఇజ్తేమకు నంద్యాల మీదుగా ప్రత్యేక రైలు.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 07:**కడపలో జరగబోయే దీని ఇజ్తిమ కొరకు నంద్యాల మీదుగా స్పెషల్ ట్రైన్ దక్షిణ మధ్య రైల్వే శాఖ ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం తెలిపారు. కడపలో దీని ఇజ్తిమ జనవరి 23 నుండి 25 వరకు జరగబోతుందనీ. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు ఈ ఇజ్తిమకు హాజరవుతారని దక్షిణ మధ్య రైల్వే అధికారులు స్పెషల్ ట్రైనీ నడుపుతున్నారనీ, రైలు నెంబర్ 07140 చర్లపల్లి బితిరుచానూరు 22 వ తేదీ చర్లపల్లి లో బయలుదేరి వయా నిజామాబాద్, వరంగల్, విజయవాడ,గుంటూరు, మీదుగా నంద్యాలకు 23 వ తేదీ ఉదయం 5:30 కు వచ్చి





కడపకు బయలుదేరి, మళ్ళీ రేణిగుంట మీదుగా తిరుచానూరు చేరుకుంటుందనీ. రైలు నెంబర్ 07141 తిరుచానూరులో 25 జనవరి రాత్రి 11:30 కు బయలుదేరి కడపకు ఉదయం 3 గంటలకు చేరుకొని, నంద్యాల కు ఉదయం 6:50 చేరుకొని గుంటూరు, విజయవాడ, వరంగల్, నిజామాబాద్ మీదుగా చర్లపల్లికి వెళ్లనుందనీ. నంద్యాల నుండి కడపకు ఇజ్తిమకు వెళ్ళే భక్తులకు ఈ రైలు చాలా ఉపయోగ పడుతుందనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. దీని ఇజ్తిమకు రాను పోను క్యే స్పెషల్ ట్రైన్ వేసిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు. నంద్యాల జిల్లా ముస్లిం సోదరులు ఈ ప్రత్యేక రైలును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట, తక్షణ చర్యలు తీసుకోవాలి.

## జాతీయ రహదారి మాసోత్సవాలు. - జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం.

జిల్లాలో జాతీయ రహదారులపై జరుగుతున్న రహదారి ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. పోలీసు అధికారులు గుర్తించిన బ్లాక్ స్పాట్లలో వెంటనే స్పీడ్ బ్రేకర్లు, రహదారి సూచిక బోర్డులు, స్పీడ్ గన్స్, పవర్‌ఫుల్ బ్లింకర్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం (జనవరి 1 నుండి 31 వరకు)లో భాగంగా జిల్లా రహదారి భద్రతా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఆర్ & బీ ఎస్‌ఈ శ్రీధర్ రెడ్డి, ఏఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, డీటీసీ శివారెడ్డి, ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్, ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్-40, 44, 340సి, 167కే రహదారులపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా పోలీసు శాఖ గుర్తించిన యాక్సిడెంట్ జోన్లలో తక్షణ భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలైన అతివేగం, రాంగ్ రూట్ ప్రయాణం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి అంశాలపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్‌హెచ్-40లోని సోమయాజులపల్లె, ఆళ్లగడ్డ, చాబోలు జంక్షన్‌ల వద్ద ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, అక్కడ సరైన సర్వీస్ రోడ్లు, స్పీడ్ కంట్రోల్ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే తమ్మరాజుపల్లె ప్రాంతం ప్రమాదాల కేంద్రంగా మారినందున అక్కడ తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్‌హెచ్-340సి మండ్లెం నుంచి ఆత్మకూరు వరకు





రహదారి నిర్మాణం పూర్తైనప్పటికీ, అండర్‌పాసులు, సర్వీస్ రోడ్లు లేని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గోడౌన్లకు వెళ్లేందుకు ఎక్కువ దూరం తిరగాల్సి వస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు. రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి రెండు కిలోమీటర్లకు ఏర్పాటు చేసిన, బాక్సులు అత్యవసర సమయాల్లో టోల్ ప్లాజా ఎమర్జెన్సీ సిబ్బందికి సమాచారం అందించడంలో కీలకంగా ఉపయోగపడతాయని తెలిపారు. ఎన్ హెచ్-40లో తగిన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, వెంటనే రహదారి లైటింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే విధంగా ఎన్ హెచ్-44లో సర్వీస్ రోడ్లు, విద్యుత్ సరఫరా, పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు. రానున్న మహాశివరాత్రి పర్వదినం దృష్ట్యా శ్రీశైలం వెళ్లే ఘాట్ రోడ్డు ప్రాంతాల్లో రోడ్డు మిర్రర్లు, స్పీడ్ బంప్స్ ఏర్పాటు చేసి భద్రతను మరింత పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా విద్యార్థి బస్సుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఆయా బస్సుల్లో కేవలం విద్యార్థులే ప్రయాణించే విధంగా పర్యవేక్షణ పెంచాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.

గత గణాంకాలను ప్రస్తావిస్తూ, 2024 సంవత్సరంలో 542 ప్రమాదాలు జరిగి 271 మంది మృతి చెందగా, 2025 సంవత్సరంలో 567 ప్రమాదాలు జరిగి 296 మంది మృతి చెందినట్లు తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని 2026లో ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు కఠిన చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ ఎన్ హెచ్-40లో చీకటి కారణంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, తక్షణమే విద్యుత్ సరఫరా మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఎన్ హెచ్-340 జ వద్ద డ్రమ్స్ ఏర్పాటు వల్ల ప్రమాదాలు జరిగిన నేపథ్యంలో, అక్కడ ప్రత్యేకంగా భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిద్దలూరు, ప్యాపిలి ఘాట్ రోడ్డు మార్గంలో కూడా ప్రమాద నివారణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ రహదారులకు అనుసంధానమయ్యే మార్గాల్లో స్పీడ్ బ్రేకర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, డీఈఓ జనార్దన్ రెడ్డి, డీఎంహెచ్‌ఓ వెంకటరమణ, ఎన్‌హెచ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ని విమర్శించే అర్హత ఆర్కే రోజా కి లేదు.

## నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాసు గురుబాబు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 07:** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని, జన సైనికులను మరియు వీర మహిళలను ఘాటయిన పదజాలం తో మాజీ మంత్రి రోజా విమర్శించడం తగదని నంద్యాల జన సేన నాయకుడు మారాసు గురుబాబు మండి పడ్డారు 21 కి 21 సీట్స్ తెచ్చుకొని 100% స్ట్రైకింగ్ రేట్ తో రాష్ట్రం లో తన ముద్ర తో ముందుకు వెళ్తూ దేశం లోనే మచ్చ లేని,అవినీతి లేని నాయకులు, యూత్ కు ఆదర్శ నాయకులు గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి నీకు ఉందా రోజా అంటూ ప్రశ్నించారు.? ఇలా పవన్ ని, జన సైనికులను, వీర మహిళల ను అవమాన పరిచే విధంగా ఇంకోసారి అదుపు లేకుండా నోరు పారేసుకుంటే జనసైనికులు, వీర మహిళలతో నిన్ను, నీ ఇంటిని ముట్టడించి ఆయనకు నీతో క్షమాపణ చెప్పిస్తామని తీవ్రంగా హెచ్చరించారు.

# పశుసంవర్ధక శాఖ ద్వారా 150 ముస్తాబు కిట్ల పంపిణీ.

## జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 07:** సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టితో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 150 ముస్తాబు కిట్లను పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్, బీసీ హాస్టళ్లలోని విద్యార్థులకు అందజేయాల్సిన ముస్తాబు కిట్లను సంబంధిత అధికారులకు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. చిన్న వయసులోనే పరిశుభ్రత అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఎదుగుతారని పేర్కొన్నారు. ప్రతి హాస్టల్, తరగతి గదిలో "ముస్తాబు కార్నర్" ఏర్పాటు చేసి అద్దం, దువ్వెన, నెయిల్ కట్టర్, హ్యాండ్‌వాష్, శానిటైజర్ వంటి అవసరమైన వస్తువులు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు. పరిశుభ్రత పాటించే విద్యార్థులను "పరిశుభ్రత నాయకులు"గా నియమించి, చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత అలవాట్లను పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన పొందడమే కాకుండా, ఇంటికి వెళ్లిన తర్వాత కూడా పరిశుభ్రత పాటించే విషయాలను తమ తల్లిదండ్రులకు వివరించే స్థాయికి చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి.

## నెలవారీ ప్రణాళికతో లక్ష్య సాధనకు కృషి చేయాలి.

## పురోగతి లేని మండలాలపై ప్రత్యేక దృష్టి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 07 :**
ఉగాది పండుగ నాటికి జిల్లాలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో హౌసింగ్ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ డీఈలు, ఏఈలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీహరి గోపాల్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా జిల్లాకు కేటాయించిన 14,868 ఇళ్ల నిర్మాణాలను నియోజకవర్గాల వారీగా స్పష్టమైన లక్ష్యలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం రూఫ్ స్థాయిలో ఉన్న 1,583 ఇళ్లు, లింటెల్ స్థాయిలో ఉన్న 2,805 ఇళ్లు, బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న 6,880 ఇళ్ల నిర్మాణాలను తక్షణమే పూర్తి చేసేలా హౌసింగ్ ఇంజనీర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే పిఎం జన్మన్ పథకం కింద వివిధ దశల్లో ఉన్న 556 ఇళ్ల నిర్మాణాలు కూడా నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో నెలవారీ ప్రణాళికలు రూపొందించి, పూర్తి చేయాల్సిన ఇళ్ల వివరాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఈలు, డీఈలకు స్పష్టంగా అందజేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులను ప్రత్యక్షంగా కలసి, ఇళ్ల నిర్మాణాల ప్రాధాన్యతను వివరించి అవగాహన కల్పిస్తూ పనులు పూర్తి చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా ఉయ్యాలవాడ, కోవెలకుంట్ల, గడివేముల మండలాల్లో ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా పూర్తి కాలేదని పేర్కొంటూ జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. తక్కువ పురోగతి సాధించిన మండలాలను ప్రత్యేకంగా తనిఖీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. కొత్తగా ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు హౌసింగ్ 2.0 పథకం ద్వారా పట్టణ పేదలు మరియు మధ్యతరగతి కుటుంబాలకు రూ.2.50 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్న విషయాన్ని లబ్ధిదారులకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యలను నిర్లక్ష్యం చేయకుండా, సానుకూల దృక్పథంతో పనిచేస్తూ, ముఖ్యంగా రూఫ్ స్థాయిలో నిలిచిపోయిన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హౌసింగ్ అధికారులకు ఆదేశించారు.

# క్లాట్ లో ప్రతిభ చూపిన గోరుకల్లు అమ్మాయి విజయలక్ష్మి.

## ప్రముఖ జాతీయ లా యూనివర్సిటీలో సీటు కేటాయింపు.



**ఆంధ్ర ప్రగతి పాణ్యం జనవరి 07:** పాణ్యం మండలం గోరుకల్లు గ్రామానికి చెందిన యాపమాను బెస్త పెద్దస్వామి, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె విజయలక్ష్మి కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్ ) 2026 లో మంచి ర్యాంక్ సాధించి విశాఖపట్నం లోని దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ లో సీట్ పొందింది. తండ్రి పెద్దస్వామి నంద్యాల లో అడ్వకేట్ గా, తల్లి లక్ష్మీదేవి నంద్యాల లో వీఆర్వో గా పనిచేస్తున్నారు. విజయలక్ష్మి హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని ఎన్ టీ ఆర్ జూనియర్ కాలేజీ లో MEC చదువుతోంది. ఇంటర్ మొదటి సంవత్సరంలో 500 కు 493 మార్కులు సాధించి కాలేజీ టాపర్ గా నిలిచింది. క్లాట్ పరీక్ష రాసి ఆల్ ఇండియా ర్యాంక్ 4808, ఆల్ ఇండియా ఓబీసీ ర్యాంక్ 699, ఆంధ్రప్రదేశ్ లో జనరల్ ర్యాంక్ 61, ఉమెన్ కేటగిరీ ర్యాంక్ 38 సాధించి నేషనల్ లా కాలేజీ లో సీట్ పొందింది..ఇంటర్ లో మంచి మార్కులు సాధించడం తో పాటు క్లాట్ 2026 లో మంచి ర్యాంక్ రావడం తో విజయలక్ష్మీ ని నారా భువనేశ్వరి అభినందించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ లో అభినందిస్తూ పోస్ట్ చేశారు. క్లాట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి విశాఖపట్నం నేషనల్ లా యూనివర్సిటీలో సీటు పొందడంతో గోరుకల్లు గ్రామస్తులు, నంద్యాల న్యాయవాదులు పలువురు అభినందించారు.

# కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలతో. రైతుల కళ్ళలో ఆనందం.

## జగన్ ఫోటోల పిచ్చితో రాష్ట్రం సర్వనాశనం.

## రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు.

## పట్టాదారు పాస్‌పుస్తకాలు రైతుల ఇళ్లకే పంపిణీ.





**ఆంధ్ర ప్రగతి అమరావతి, జనవరి 7:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షమ పథకాలన్నింటికి ప్రజల మద్దతు వెల్లు వెత్తుతోందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రెవెన్యూ వ్యవస్థను ప్రక్షళన బాట పట్టించి, రాజముద్రతో రైతులకు వారి పేర్లతో కొత్తగా జారీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాల తో రైతుల్లో ఆనందం నెలకొని ఉందని బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏడాదిలోనే రెవెన్యూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఐదేళ్ల జగన్ ప్రభుత్వ హయాంలో రీఉసర్వే పేరుతో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని మంత్రి ధ్వజమెత్తారు. జగన్ బొమ్మల తో ముద్రించిన పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి వ్యవస్థను రాజకీయ ప్రచారానికి ఉపయోగించుకోవడమే కాకుండా, రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం కలిగించి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. రీఉసర్వే ప్రక్రియలో హద్దురాళ్ల ఏర్పాటు పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, హద్దురాళ్లపై కూడా ఫోటోలు ముద్రించి తన బొమ్మల పిచ్చిని జగన్ ప్రజల నెత్తిన రుద్ది పైశాచికత్వం తో ప్రవర్తించిన తీరు క్షమించరానిదని అన్నారు. రాష్ట్రంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని, జనవరి 2 నుంచి 9 వరకు గ్రామసభల ద్వారా పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా నంద్యాల జిల్లాలో 51,017,తాను ఇన్చార్జి మంత్రిగా ఉన్న నెల్లూరు జిల్లాలో 93,986రాజముద్ర పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఇప్పటి వరకు నెల్లూరు జిల్లాలో 24864, నంద్యాల జిల్లాలో 21470 కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. కొత్త పాస్‌పుస్తకాలు ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూ ఆర్ కోడ్‌తో, దేశంలో ఎక్కడా లేని విధంగా ఆధునిక సాంకేతికతతో ముద్రించడం జరిగిందన్నారు. రైతులు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయని, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేస్తే ఉచితంగా సరిదిద్దుతూ కొత్త పాస్‌పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకొని, భూసర్వే పూర్తైన తర్వాత పాస్‌పుస్తకాలను నేరుగా రైతుల ఇళ్లకు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పంపిణీ చేస్తున్నట్టు మంత్రి ఫరూక్ తెలిపారు.

## బొగ్గు లైన్ లో నివసించే పేదలకు న్యాయం చెయ్యకుండా

# ఖాళీ చేయిస్తే ఊరుకోం: సిపిఎం హెచ్చరిక.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 07:**నంద్యాల పట్టణంలోని బొగ్గులైన్ లో దాదాపు 100 సంవత్సరాల నుండి జీవనం సాగిస్తున్న పేద ప్రజలను అభివృద్ధి పేరుతో ఇల్లు ఖాళీ చేయించాలని చూస్తే ఊరుకోబోమని వారికి రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి ఖాళీ చేయించాలని లేకుంటే సిపిఎం పార్టీగా దశలవారీగా ఆందోళనలు ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,సీనియర్ నాయకులు తోట మద్దులు,పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు పుల్లా నరసింహ, కే మహమ్మద్ గౌస్,మౌలాలి లు అన్నారు.బొగ్గు లైన్లో నివసించే పేద ప్రజలతో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే. మహమ్మద్ గౌస్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో బొగ్గుల వాసులు మహారాజ్, అశోక్,సురేష్, వెంకటరమణరాజు, రామాంజనేయులు, పెద్దక్క, లక్ష్మి,విజయ్, సాయి, కృష్ణ, హరికృష్ణ లతోపాటు 200 మంది బొగ్గులైన్ వాసులు పాల్గొనడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ గత వైస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బొగ్గులైన్ ఖాళీ చేయించేందుకు ప్రయత్నించగా అప్పటి ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత మంత్రి ఫరూక్, మాజీ శాసనసభ భూమా బ్రహ్మానంద రెడ్డి, టిడిపి నాయకులు ఎన్.ఎం.డి. ఫిరోజ్, తులసి రెడ్డి, జనసేన నాయకులు పిడతల సుధాకర్, బీజేపీ నాయకులు ఇలాంటి వారంతా తొలగించడాన్ని వ్యతిరేకించి మా ప్రభుత్వం వస్తే కచ్చితంగా మీకు, మీ కుటుంబాలకు అండగా ఉంటామని మీకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చి వ్యతిరేక పోరాటం చేశారని, అయితే నేడు అధికారంలో ఉన్నప్పుడు గతంలో ఇచ్చిన మాటను విస్మరించి నేడు బలవంతంగా మాకు ఓట్లు వేయలేదు అనే సాకుతో బొగ్గులైన వాసులందరినీ ఖాళీ చేయించే లా అధికార గణంతో ముందుకు పోవడం సరైనది కాదని అన్నారు. అదేవిధంగా నంద్యాల పట్టణంలో యువగర్జన సభలో లోకేష్ ద్వారా హామీని ఇప్పించి నేడు అవన్నీ మాకు పట్టడం లేదని అధికారం కోసమే మేము అలా చేశామని అధికారం వచ్చిన తర్వాత ప్రజలు ఏమైపోతే మాకేమి అన్నట్లు వ్యవహరించడం సరైనది కాదని అక్కడున్న వాసులకు గతంలో ఇచ్చినాము అని చెప్పడం తప్ప నేటి వరకు కూడా శాశ్వత పరిష్కారం చూపడం లేదని కేవలం ఓట్లు వచ్చినపుడు మాత్రమే ఇంటింటికి వెళ్లి దండం పెట్టి మరి మాకు ఓటు వేయించండి, వేయండి మేము మీకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని చెప్పి నమ్మించడం అలవాటుగా మారిందని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు కృషి చేయాలని ప్రతి ఒక్కరికి రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి, అక్కడ అన్ని రకాల మౌలిక వసతులను కల్పించి ఖాళీ చేయించాలని అట్లా ఏమి చేయకుండా ఖాళీ చేయిస్తామంటే సిపిఎం పార్టీగా చూస్తూ ఊరుకోబోమని అడ్డుకుంటామని ప్రజా ప్రతినిధులు ప్రజల పక్షాన ఉండకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తాము అధికారం ఉంది అంటే అధికారం శాశ్వతం కాదని ప్రజలే శాశ్వతమని గుర్తించుకోవాలని రాబోయే కాలంలో ప్రజల కోపానికి గుడి కాకుండా ఉండాలంటే అక్కడ నివసించే వారందరికీ శాశ్వత పరిష్కారం చూపించాలని అన్నారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ బొగ్గు లైన్లో ఉన్నటువంటి పేద ప్రజలందరికీ న్యాయం చేయాలని సిపిఎం పార్టీ చేస్తున్న ధర్నా సమంజసమైనది అక్కడ ఉన్న వారందరి తగిన న్యాయం చేసే వరకు ఖాళీ చేయించబోమని నంద్యాల లో ఎక్కడెక్కడ స్థలాలు ఉన్నాయో చూస్తున్నామని వీలైనంత త్వరలో అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ని ఇవ్వడం జరిగింది.

## పెద్ద సార్లు వస్తున్నారు

# అన్ని మూసేయండి.



**ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 07:** పెద్ద సార్లు వస్తున్నారు అన్నీ మూసేయండి అంటూ బెల్ట్ షాపు నిర్వాహకులకు ముందస్తు సమాచారం చేరినట్లు విశ్వాసనీయ సమాచారం. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపు నిర్వాహకులకు బుధవారం ఉదయం 10 తర్వాత బెల్టు/ మొబైల్ షాపులు మూసివేయాలని విజయవాడ నుంచి ప్రత్యేక పెద్ద సార్లు వస్తున్నారని దాడులు నిర్వహించి పట్టుబడితే తమకు ఎలాంటి సంబంధం లేదని బెల్ట్ షాపు నిర్వాహకులకు ముందుగానే హెచ్చరికలు ఎక్సైజ్ శాఖ లోని కొందరు మండలంలోని మద్యం షాపుల నిర్వాహకుల ద్వారా జారీ చేయడంతో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా బెల్టు లన్ని మూసివేసినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మండలంలోని వైన్ షాప్ యజమానులు రింగ్ మాస్టర్లుగా వ్యవహరిస్తూ ప్రభుత్వం బెల్ట్ షాపులను నిషేధించిన బెల్టు షాపులు అనధికారికంగా మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వాహనకు సహాయ సహకారాలు అందజేస్తూ సంపూర్ణంగా అండదండలు అందజేస్తున్నారు అనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. దీంతోపాటు పాటు రహస్యంగా నిర్వహించే దాడులకు సంబంధించి విషయాలు కూడా వైన్ షాప్ నిర్వాహకుల ద్వారా బెల్ట్ షాపుల నిర్వాహకులకు ఎలా చేరుతున్నాయి అనేది ప్రశ్నార్థకంగా మారింది. కొందరు మండలంలోని వివిధ బెల్ట్ షాపు నిర్వాహకులు ప్రక్క మండలం నుంచి లేదా నంద్యాల నుంచి మద్యం ను తీసుకొని వచ్చి బెల్ట్ షాపుల ద్వారా విక్రయాలు సాగిస్తున్నారని తెలుస్తుంది. అలాంటి వారిపై స్థానిక వైన్ షాప్ యజమానులు వివరాలు సేకరించుకొని సంబంధిత ఎక్సైజ్ శాఖకు చేరవేస్తున్నట్లు సమాచారం.

## రైతులు విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

### -రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి.

### -రబీలో పంట నమోదు తప్పనిసరి.



**ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 07** :రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో, రైతు రిజిస్ట్రేషన్ చేయించుకుని 11 నెంబర్లతో కూడిన విశిష్ట సంఖ్యను పొందాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో రైతు విశిష్ట సంఖ్య కలిగి ఉన్న రైతులకు మాత్రమే, వ్యవసాయ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందుతాయని, రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రబీలో వేసిన పంటలకు వెంటనే పంట నమోదు చేసుకోవాలన్నారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు.రైతులు సేంద్రియ,ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా, ఎరువులు వాడాలన్నారు.రైతులు పంటలకు అవసరమైన మేరకే యూరియా ఎరువులు వాడాలని, విచక్షణారహితంగా ఎరువులు వాడితే పంటను పురుగులు , తెగుళ్లు అధిక స్థాయిలో ఆశించే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటేశ్వర్లు, గ్రామ ఉద్యాన అధికారి విశ్వద, రైతులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ.

**ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల జనవరి 07:** సావిత్రిబాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ గార్ల జయంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యకురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. మహిళా ఐక్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షురాలు కటికే భాను ఆధ్వర్యంలో రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ అధ్యక్షతన నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం నందు గల మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పులే ల విగ్రహ దాత నక్కలమిట్ట శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది



విజయలక్ష్మి,ఎం.ఈ.వో లు సోమశేఖర్, అబ్రహం, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియదాసు, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు సురేంద్ర , మైనార్టీ నాయకులు అన్వర్ హుస్సేన్ పాల్గొని మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సావిత్రిబాయి పూలే జ్యోతిబా పూలే ల అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని ఆమె తెలిపారు. చదువుల తల్లి సావిత్రిబాయిపూలే జయంతి జనవరి 3 వ తేదీని



ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించడం ఆనందంగా వుందనివారు అన్నారు. విద్యార్థులు పూలే అంబేద్కర్ ల ఆలోచనా విధానంతో మహనీయుల అడుగు జాడల్లో నడిచి వారి భవిష్యత్తుని ఉన్నతంగా మార్చుకోవాలని తెలిపారు. ఆ మహనీయుల త్యాగాలను స్మరించుకుని ఆ స్ఫూర్తితో ప్రతి బహుజన బిడ్డ మరియు విద్యార్థులు ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి ,బేతంచర్ల మండల అధ్యక్షురాలు కొమ్ము పెద్దక్క, వెంకటలక్ష్మి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో అంబరాన్నంటిన

# ముందస్తు సంక్రాంతి సంబరాలు..!

**"మన సంస్కృతి - మన బాధ్యత" నినాదంతో విద్యార్థుల్లో ఉత్సాహం. -ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు, గాలిపటాల సందడి.**

**సంప్రదాయ వంటల పోటీలు.భారతీయ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలవాలి.- రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 07:** నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రాంగణం ముందస్తు సంక్రాంతి సంబరాలతో కళకళలాడింది. మన సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి చాటిచెప్పే లక్ష్యంతో కళాశాల యాజమాన్యం ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించింది.కళాశాల డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్



శ్రీమతి ఏ.ఎస్. ప్రగతి మాట్లాడుతూ, విద్యార్థులకు మన పండుగల విశిష్టతను తెలియజేయడానికే ఈ సంబరాలు ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో సుమారు 180 మంది, గాలిపటాల తయారీలో 60 మంది విద్యార్థులు, సంప్రదాయ వంటల పోటీలలో 84 మంది విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని కళాశాల ఆవరణలో పండుగ వాతావరణాన్ని ముందే తీసుకొచ్చారని తెలిపారు.శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల సెక్రటరీ శ్రీమతి వి. విజయ కుమారి మాట్లాడుతూ.. ప్రస్తుత సాంకేతిక యుగంలో చాలామంది విద్యార్థులు పండుగలను కేవలం సెలవు రోజులుగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన సంస్కృతిని గౌరవించి, ఆచరించినప్పుడే నిజమైన ఆనందం కలుగుతుందన్నారు. శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ప్రతి పండుగను అందరితో కలిసి జరుపుకోవడం ఒక ఆనవాయితీగా మారిందని, దీనివల్ల విద్యార్థులకు పండుగ గొప్పతనంతో పాటు బంధాల విలువ కూడా తెలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి గారు విద్యార్థులను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు."సంక్రాంతి అంటే కేవలం పంటల పండగ మాత్రమే కాదు, అది మన భారతీయ ఆత్మకు ప్రతీక. 'మన సంస్కృతి – మన బాధ్యత' అనే నినాదాన్ని ప్రతి విద్యార్థి తమ గుండెల్లో నింపుకోవాలి. ఆకాశంలో ఎగిరే గాలిపటాలు మీ లక్ష్యాలకు, నేల మీద వేసే రంగుల ముగ్గులు మీ సృజనాత్మకతకు నిదర్శనాలు. పాశ్చాత్య పోకడల వైపు వెళ్తున్న ఈ సమాజంలో, మన మూలాలను, మట్టి మనుషులైన రైతన్నల గొప్పతనాన్ని మర్చిపోకూడదు. చదువుతో పాటు సంస్కారం, సంప్రదాయం నేర్పించడమే ఈ కళాశాల ముఖ్య ఉద్దేశం. ఈ రోజు మీ ఉత్సాహం చూస్తుంటే సంక్రాంతి లక్ష్మి మా కళాశాలకు ముందే వచ్చినట్లుంది," అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు, సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన కాంతిశ్రీ మరియు డాక్టర్. శ్వేత మాట్లాడుతూ



ఇక్కడి వాతావరణం చూస్తూనే నంద్యాల పట్టణానికి ముందుగా సంక్రాంతి పండుగ వచ్చిన భవన కలుగుతుంది అని విద్యార్థులు ఉత్సాహం మరియు ఆనందాలు ఎంతో సంతోషంగా ఉందనీ తెలిపారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించడం సంతోషంగా ఉందని తెలుపుతూ విజేతలను అభినందించారు.కార్యక్రమం చివరగా, పండుగను పురస్కరించుకుని తయారు చేసిన 'చక్కెర పొంగలి'ని నైవేద్యంగా సమర్పించి, చైర్మన్



చేతుల మీదుగా విద్యార్థులందరికీ ప్రసాద వితరణ చేశారు. ఈ ముందస్తు సంక్రాంతి సంబరాల సందర్భంగా పెట్టిన పోటీలకి న్యాయ నిర్ణేతలుగా కాంతిశ్రీ మరియు డాక్టర్. శ్వేత వ్యవహరించి ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి , ప్రిన్సిపాల్ కేజీబీవీ సుబ్బయ్య, ఎన్.సి.సి ఆఫీసర్ లలితా సరస్వతి, అధ్యాపకులు ఎం. ఇంతియాజ్ అహ్మద్, శ్రీమతి శ్రావణి కుమారీ తో పాటు ఇతర ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నంద్యాలలో వీధి కుక్కల బీభత్సం...

## పట్టించుకోని అధికారులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 07:**
నంద్యాల పట్టణంలో వీధి కుక్కల సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తోంది. నంద్యాల మున్సిపల్ కార్యాలయం సమీపంలోని సలీం నగర్ ప్రాంతంలో వీధి కుక్కలు రెచ్చిపోయి ముగ్గురు చిన్నారులపై దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనతో స్థానికంగా కలకలం నెలకొంది.కుక్కల దాడిలో గాయపడిన పిల్లలను కుటుంబ సభ్యులు హుటాహుటిన నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఘటన అనంతరం కాలనీలో భయాందోళనలు నెలకొన్నాయి.పట్టణవ్యాప్తంగా వీధి కుక్కల సంఖ్యను నియంత్రించడంలో మున్సిపల్ యంత్రాంగం విఫలమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా శానిటేషన్ విభాగం క్షేత్రస్థాయిలో సరైన పర్యవేక్షణ చేయకపోవడం వల్లే సమస్య అదుపు తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పిల్లలు పాఠశాలకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని, వృద్ధులు మహిళలు బయటకు రావాలంటే ఆందోళన చెందాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. రహదారులపై నడిచే పాదచారులు కూడా భయంతోనే ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. యానిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా అమలు చేయాలని, ప్రస్తుతం ఒకే డాక్టర్‌తో జరుగుతున్న ఆపరేషన్ల వల్ల ఆలస్యం జరుగుతోందని, కనీసం ఇద్దరు ముగ్గురు డాక్టర్లను నియమించాలని కోరుతున్నారు. బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నంద్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 07:**
నంద్యాల మండలం బిల్లలాపురం రైతు సేవా కేంద్రం నందు బుధవారం నాడు శాస్త్రవేత్తలు మరియు రైతులతో ముఖాముఖి కార్యక్రమం మరియు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శాస్త్రవేత్తలు ప్రస్తుతం రబీ సీజన్లో వేసిన పంటల వివరాలు గురించి రైతులతో అడిగి తెలుసుకున్నారు. వరి పంటలో వాడవలసిన ఎరువుల మోతాదు,వరి పంటలో వివిధ రకాల తెగుళ్ల గురించి వివరించి డ్రోన్ ద్వారా పురుగుమందుల పిచికారి మరియు నానో యూరియా నానో డిఏపి పిచికారి చేసే విధానాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల వ్యవసాయ అధికారి ఈ. ప్రసాదరావు,బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్,కీటక శాస్త్రవేత్త మంజునాథ్,వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ అధికారిని ఉమామహేశ్వరి,వ్యవసాయ శాఖ సిబ్బంది,బిల్లాలాపురం గ్రామ రైతులు, గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై వైసిపి నాయకుల ఆరోపణలు నిరాధారమే.!

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వహీద్ హుస్సేన్.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 07:**
రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంలోవైసిపి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమనితెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీషేక్ వాహీద్ హుస్సేన్ స్పష్టం చేశారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నిర్మాణాన్నివెుుట్ట వెుుదటి సారి గా చేపట్టిందిస్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారేనని,ఈ చారిత్రక సత్యాన్ని వైసిపి కావాలని విస్మరిస్తోందనిఆయన తెలిపారు.పోతిరెడ్డిపాడు నిర్మాణం వల్లనేకర్నూలు, కడప, చిత్తూరు జిల్లాల్లోని వెలుగోడు, గోరుకల్లు, అవుకు,గండికోట రిజర్వాయర్ల ద్వారాఈ రోజు సాగునీరు అందుతోందని పేర్కొన్నారు.ఈ ఘనత పూర్తిగా తెలుగుదేశం పార్టీదేనని తెలిపారు.అలాగే హంద్రినీవా కలవ ప్రాజెక్టును కూడాస్వర్గీయ ఎన్టీఆర్ గారే ప్రారంభించారన్న చరిత్రనువైసిపి ఖండించలేదని అన్నారు.వైసిపి పాలనలోహెచ్ ఎం ఎస్ ఎస్ కాలువ వెడల్పు పనులకు టెండర్లు పిలిచిఒప్పందాలు చేసుకున్నప్పటికీ ఒక్క తట్ట మట్టి కూడా ఎత్తకుండాపనులు నిలిచిపోయాయని,ఇది వైసిపి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమనివాహీద్ హుస్సేన్ విమర్శించారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనేముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో100 రోజుల్లోనే హెచ్ ఎం ఎస్ ఎస్ కాలువ వెడల్పు పనులు పూర్తి చేసి17-07-2025న మాల్యాల నుంచి నీటిని విడుదల చేశారని తెలిపారు.565 కిలోమీటర్ల మేర కాలువ పనులు పూర్తి చేసిచిత్తూరు జిల్లా చివరి ఆయకట్టు వరకు6.02 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంలోకూటమి ప్రభుత్వం విజయవంతమైందని అన్నారు.ఈ విజయానికి ఆంధ్రప్రదేశ్ విజనరీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుకేపూర్తి క్రెడిట్ దక్కుతుందని స్పష్టం చేశారు.రాయలసీమ ఎత్తిపోతల పథకంవైసిపిచేసిన తప్పిదాల వల్లపర్యావరణ అనుమతులు లేకపోవడంతోనేఎన్జిటిలో ఏ ఓ.71/2020 కేసులోఆపివేయబడిందన్న వాస్తవాన్నివైసిపి కావాలని దాచిపెడుతోందని ఆరోపించారు.తమ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు ఆగితేదానికి తెలుగుదేశం పార్టీని బాధ్యుల్ని చేయడంరాజకీయ మోసం తప్ప మరొకటి కాదని అన్నారు.రాయలసీమ ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని,చిత్తశుద్ధితో పనిచేసిన పార్టీ ఎవరో,నిర్లక్ష్యంతో ప్రాజెక్టులు నిలిపింది ఎవరోప్రజలే తగిన సమయంలో నిర్ణయిస్తారని చెబుతూవాహీద్ హుస్సేన్ తీవ్రంగా వైసిపి నాయకులను దుయ్యబట్టారు.

# ప్రతిక్షణం న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు ఎమ్మెల్యేలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 07:**
ప్రముఖ వార్తా సంస్థ 'ప్రతిక్షణం న్యూస్ ' రూపొందించిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు మరియు పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి , శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి , నందికొట్కూరు ఎమ్మెల్యే గీత జయసూర్య పాల్గొని క్యాలెండర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి నిరంతరం సమాచారాన్ని అందిస్తున్న 'ప్రతిక్షణం న్యూస్ ' సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజల పక్షాన నిలుస్తూ నిష్పక్షపాతంగా వార్తలను అందిస్తున్న సంస్థ యాజమాన్యాన్ని వారు అభినందించారు. 'ప్రతిక్షణం న్యూస్ ' సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) భరత్ మాట్లాడుతూ తమ సంస్థపై నమ్మకం ఉంచిన పాఠకులకు మరియు క్యాలెండర్ ఆవిష్కరణకు విచ్చేసిన అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో భక్తి శ్రద్ధలతో మౌలాలి ఉర్సు ఉత్సవాలు.

## హిందూ..ముస్లిం సోదరుల మొక్కులతో కిటకిటలాడిన మౌలాపహాడ్.





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జనవరి 07:**బనగానపల్లె పట్టణంలోని రవ్వలకొండపై నవాబుల కాలంలో వెలసిన మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ముగిసాయి. హాజరత్ మౌలాలి జన్మదినాన్ని పురస్కరించుకుని 3 వ తేదీన స్థానిక ఆస్థానం నుంచి నవాబ్ వంశీకులు జండా తీసుకుని మౌలాపహాడ్ రావడంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రధాన ఘట్టమైనమంగళవారం గంధం, బుధవారం ఉర్సు ఉత్సవాలకు పెద్ద ఎత్తున హిందు,ముస్లిం సోదరులు హాజరై మౌలాలి స్వామికి ఫాతేహాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బనగానపల్లె సంస్థానాన్ని పాలించిన షియా నవాబుల ఏలుబడిలో వెలసిన ఈ దర్గా ఇప్పటికి వారి వంశీయుల అధీనంలోనే ఉంది. ప్రతి ఏటా రజబ్ నెలలో 13 వరోజున జయంతి 16,17 వ రోజుల్లో ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తారు. హాజరత్ మౌలాలి దర్గాలోని హజ్రత్ అలీ(పంజాబాబా)ని దర్శించుకోవడానికి అనునిత్యం వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే ఈ దర్గాలోని పంజాబాబాను దర్శించుకుంటే తాము కోరిన కోరికలు నెర వేరుతాయని ఇక్కడికి వచ్చే భక్తుల అపార నమ్మకం. ప్రతి యేటా హజ్రత్ అలీ జన్మదినం పురస్కరించుకొని నిర్వహించే ఉర్సు ఉత్సవాలు ఇక్కడ ప్రత్యేకతను సంతరించుకుందని చెప్పవచ్చు.ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని మౌలాలి దర్గాకు ప్రత్యేకంగా రంగులు వేసి , ప్రతి కమాన్(స్వాగత చిహ్నం) కు రంగురంగుల విద్యుత్ దీపాలు అలంకరించి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ముఖ్యంగా రాత్రి వేళలో మౌలాలి పహాడ్ , మౌలాలి కమాన్ రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా కనిపించి భక్తులను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుంది.

# సేంద్రియం సరే..

# రైతులకు ప్రోత్సాహం ఏది..?

### నినాదాల హోరులో నిర్లక్ష్యానికి గురి అవుతున్న సేంద్రియ రైతు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 07:**
"నేలతల్లిని కాపాడుదాం ఉ విషరహిత ఆహారాన్ని అందిద్దాం" ఉ నేడు ఏ ప్రభుత్వ వేదికలు చూసినా ఇవే నినాదాలు. ప్రకృతి పరిరక్షణ, ప్రజారోగ్యం దృష్ట్యా సేంద్రియ వ్యవసాయ ఆవశ్యకతపై ఎవరికీ సందేహం లేదు. కానీ, ఈ గొప్ప ఆశయాల వెనుక ఉన్న రైతు జీవిత వాస్తవం మాత్రం పాలకులకు కనబడటం లేదు. సేంద్రియ సాగు ఒక ఉద్యమంగా ఎదగాల్సిన చోట, రైతుకు అది ఒక ఆర్థిక భారంగా మారుతోంది..

### గణాంకాల సాక్షిగా.. వివక్ష

కేంద్ర ప్రభుత్వం 2024ఉ25 బడ్జెట్‌లో రసాయన ఎరువుల సబ్సిడీ కోసం సుమారు ?1.64 లక్షల కోట్లు కేటాయించింది. అంటే దేశ వ్యవసాయ విధానం నేటికీ రసాయన సాగు చుట్టూనే తిరుగుతోందని ఈ అంకెలు చెబుతున్నాయి. మరి సేంద్రియ రైతుకు అందుతున్న ప్రోత్సాహం ఎంత? ప్రత్యక్ష నగదు బదిలీ లేదు, దిగుబడి లోటుకు పరిహారం లేదు, మార్కెట్ గ్యారంటీ అంతకంటే లేదు.

జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి అధ్యయనాల ప్రకారం, రసాయన సాగు నుండి సేంద్రియ సాగుకు మారిన తొలి 2ఉ3 ఏళ్లలో దిగుబడి 20 నుండి 30 శాతం వరకు తగ్గుతుంది. ఈ 'మార్పు కాలం లో రైతు ఆదాయం పడిపోతుంది. ఈ నష్టాన్ని భర్తీ చేసే 'గ్రీన్ కాంపెన్సేషన్ల విధానం మన దేశంలో లేకపోవడం దురదృష్టకరం. ఫలితంగా, రసాయన సాగు చేస్తే 'సబ్సిడీ'.. ప్రకృతి సాగు చేస్తే 'ఉపన్యాసాలు' అన్నట్లుగా తయారైంది నేటి పరిస్థితి..

### శ్రమ ఎక్కువ.. ఆదాయం తక్కువ

వ్యవసాయ విశ్వవిద్యాలయాల క్షేత్ర అధ్యయనాల ప్రకారం, సేంద్రియ,ప్రకృతి వ్యవసాయంలో కలుపు నియంత్రణ, కషాయాలు, జీవామృతం తయారీ వంటి పనుల వల్ల కూలీల ఖర్చు 30 నుండి 40 శాతం పెరుగుతుంది. కానీ మార్కెట్‌లో మాత్రం విషపూరిత పంటకు, విషరహిత పంటకు ఒకే ధర పలుకుతోంది.
నగరాల్లో వినియోగదారులు 'ఆర్గానిక్ల పేరుతో 20 నుండి 40 శాతం అదనపు ధర చెల్లిస్తున్నా, ఆ లాభం దళారులకో, బ్రాండ్లకో చేరుతుందే తప్ప పండించిన రైతుకు అందడం లేదు.
మరోవైపు, 'సర్టిఫికేషన్ల ప్రక్రియ సామాన్య రైతుకు ఒక పీడకలలా మారింది. థర్డ్ పార్టీ సర్టిఫికేషన్ కోసం ఏటా ?10,000 నుండి ?20,000 వరకు ఖర్చు చేయాల్సి రావడం, క్లిష్టమైన పని చిన్న రైతులకు భారంగా పరిణమించాయి. దీంతో స్వచ్ఛమైన పంట పండించినా, సర్టిఫికేట్ లేక సాధారణ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

### కావాల్సింది 'భరోసా'.. 'ప్రచారం' కాదు!

ప్రభుత్వాలు కేవలం శిక్షణలు, సదస్సులపై కోట్లు ఖర్చు చేస్తే సరిపోదు. క్షేత్రస్థాయిలో రైతుకు ఆర్థిక భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలి:
**హరిత సబ్సిడీ:** రసాయన ఎరువుల సబ్సిడీలో కొంత భాగాన్ని మళ్లించి, సేంద్రియ రైతులకు ఎకరాకు నేరుగా నగదు ప్రోత్సాహం అందించాలి.
**ప్రభుత్వ కొనుగోళ్లు:** మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీలు, ప్రభుత్వ హాస్టళ్లలో కనీసం 25% సేంద్రియ ఉత్పత్తులను వాడటం తప్పనిసరి చేయాలి. ఇది రైతుకు స్థిరమైన మార్కెట్‌ను ఇస్తుంది.
**ప్రత్యేక మార్కెట్ హబ్‌లు :** ప్రతి జిల్లా కేంద్రంలో రైతు-వినియోగదారుల మధ్య నేరుగా అమ్మకం జరిగేలా ప్రత్యేక సేంద్రియ మార్కెట్లను ఏర్పాటు చేయాలి.
పి జి ఎస్ సర్టిఫికేషన్ బలోపేతం: ఖరీదైన ప్రైవేట్ సర్టిఫికేషన్‌కు బదులుగా, రైతు సంఘాల ఆధారిత 'పార్టిసిపేటరీ గ్యారెంటీ సిస్టమ్ల ను ప్రభుత్వమే ఉచితంగా నిర్వహించాలి. సేంద్రియ వ్యవసాయం అనేది కేవలం రైతు త్యాగాల మీద నడిచే ప్రయోగం కాకూడదు. అది రైతుకు లాభం చేకూర్చే ఒక స్థిరమైన వ్యవస్థ కావాలి. భూమిని కాపాడే బాధ్యతను రైతుపై వేసినప్పుడు, ఆ రైతు జీవన భద్రతను చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, సమాజంపై ఉంది. ప్రోత్సాహం అంటే కేవలం ప్రశంసలు కాదు.. గిట్టుబాటు ధర, నమ్మకమైన మార్కెట్. ఆ రోజు వచ్చినప్పుడే 'సేంద్రియం' ఒక నినాదంగా కాకుండా దేశాన్ని ఆరోగ్యవంతం చేసే విప్లవంగా మారుతుంది

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం08 జనవరి 2026

# ప్రపంచ మనుగడకు సవాల్‌గా ట్రంప్ !

**జనవరి 7 ఆంధ్ర ప్రగతి**
అమెరికా ఇతర దేశాల మీద దాడిచేస్తే...కారణాలు ఉంటాయి. కానీ ఇతర దేశాలు దాడి చేస్తే అది తప్పంటాడు. ఎవరి కారణాలు వారికి ఉంటాయి. అయితే ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక టెంపరితనం పెరిగింది. ప్రపంచంలో పెద్దన్న పాత్ర పోషించాలని చూస్తున్నారు. సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష కనిపిస్తోంది. తన కనుసన్నల్లో అన్ని దేశాలు నడవాలన్న నిరంకుశ రాజరికం కనిపిస్తోంది. ఏ దేశం కూడా తన కనుసన్నల్లోనే నడవాలను హుంకరిస్తున్నారు. పన్నుల టారిఫ్‌లతో విరుచుకు పడుతున్నారు. మొత్తంగా రెండురకాలుగా ట్రంప్ ప్రపంచాన్ని గిప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నారు. చెప్పినట్లు వింటే టారిఫ్‌ల బాదుడు ఉండదు. చెప్పినట్లు వినకుంటే టారిఫ్‌లు విధిస్తున్నారు. ఈ క్రమంలో చైనా,భారత్ వంటి దేశాలపై పన్నులతో విరుచుకు పడుతున్నారు. ఇలా కాని పక్షంలో బడిత ఉన్నోడిదే బర్రె అనే సామెతలో వెనిజువెలా లాంటి దేశాలపై సైనిక దాడికి దిగుతున్నాడు. ఇప్పటికే ఇరాన్, ఖతార్, సిరియాలపై విరుచుకుపడి బాంబులు వేశారు. వెనెజువెలాను తామే పాలిస్తామని చెప్పడం ఏరకమైన న్యాయం అన్నది అర్థం కాదు. ప్రపంచంలో సైనిక పాటవశక్తి ఉంటే ఏ దేశం మీదయినా దాడి చేయవచ్చా అన్న సందేహాలు వస్తున్నాయి. అలా అయితే మన దేశం నుంచి విడిపోయిన పాక్, బంగ్లా దేశ్‌లపై మనం కూడా దాడి చేసి భారత్‌లో కలిపేసుకుని, అఖండ భారత్ కలను సాకారం చేసుకోవచ్చు. అందుకు కొన్నిదేశాల మద్దతు అంటే, అమెరికాను ఎదిరించే దేశాల మద్దతు కూడగడితే చాలన్నమాట. భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాక్‌కు బుద్ధి చెప్పేందుకు దాడి చేస్తే అడ్డుకోవాలని ట్రంప్ చూశారు. తానే పాక్, భారత్ యుద్ధాన్ని ఆపానని అంటాడు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం వద్దని పెత్తనం చెలాయిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయవద్దని అంటాడు. ఇలా ట్రంప్ తన తలకెక్కిన అహంకారంతో వ్యవహరి స్తున్నాడు. నిజానికి ఇప్పుడు భారత్ బంగ్లాదేశ్‌పై దాడి చేయాలి. అక్కడ మైనార్టీ హిందువులను ఊచకోత కోస్తున్నందుకు కలగచేసుకోవాలి. కానీ ఇది అంతర్జాతీయ సమస్య అవుతుంది. అదే అమెరికా వెనెజువెలాపై దాడిచేసి, ఆ దేశ అధ్యక్షుడిని పట్టుకుని వెళితే ఏ దేశం కూడా అడ్డుకోలేక పోయింది. దీంతో లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. జనవరి మూడవ తేదీన రాజధాని కారకాస్ పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి ఏకంగా అ÷-ఎరికాకే తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టింది. తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదురో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. అంతర్జాతీయ సంస్థలు ఏం చేస్తున్నాయో తెలియడం లేదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను కూడా బెదిరించాడు. అయితే అంతర్జాతీయంగా వస్తున్న సమాచారం మేరకు . వెనిజులా లోని చమురు



నిక్షేపాలను ఆక్రమించుకోవడం అమెరికా ఎత్తుగడగా ఉంది.. అమెరికా చర్యను ఐరాస ఖండించింది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనే అంశాలు ఎలా ఉన్నా ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాల్సిన అవసరం మాత్రం ఉంది. దీనిపై ప్రపంచ దేశాలను కూడాగట్టాల్సి ఉంది. ముదురో అపహరణ సమయంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణించారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ కూడా యూదుల మారణకాండకు పాల్పడ్డాడు. నరమేధం సృష్టించాడు. గ్యాస్ ఛాంబర్‌లు పెట్టి లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాడు. అనేక దేశాలను ఆక్రమించుకుంటూ పోయినా ప్రజాస్వామిక ముసుగు వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు. అప్పట్లో అమెరికా ఆయుధాలు కూడా అందించింది. అయితే రష్యా అధినేత స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించిన తరవాతనే హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇండియాలో కూడా బ్రిటిషర్లు ఇలాగే వ్యవహరించాలరు. అంతకు ముందు మొగలులు కూడా దాడులు చేసి హిందూ ఆలయాలను ధ్వంసం చేసి ప్రజలను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. తెలంగాణలో నైజాం నిరంకుశ రజాకార్లు కూడా ప్రజలను ఊచకోత కోశారు. ఇవన్నీ కూడా హిట్లర్‌ను మించి జరిగాయి. కాశ్మీర్‌లో మారణహోమం చూశాం. మతమార్పిళ్లు చూశాం. ఊచకోతలు చూశాం. ఇకపోతే దేశాన్ని ముక్కలు చేసేలా బ్రిటిషర్లు కుట్రలు చేశారు. అయితే ఇప్పుడు ప్రపంచ వ్యవస్థ మారంది. ఆధునిక ప్రపంచంలో ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా దాడిని, ఇప్పుడు వెనిజువెలాపై అమెరికా దాడిని చూస్తున్నాం. ఈ రెండు దేశాలు సైనికంగా బలంగా ఉండడంతో తమను ఎవరేమీ చేయలేరన్న ధీమాతో దాడులకు తెగించారు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతిసూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించడం చూస్తున్నాం. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని దాడులు చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పురానుందో అన్నది ప్రపంచ దేశాలు ఆలోచించాల్సి ఉంది. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరనేదే కాలమే చెప్పాలి. తమ తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. ట్రంప్ సామ్రాజ్య విస్తరణ కాంక్ష వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. అది కూడా త్వరలోనే స్వాధీనం చేసుకునేదాకా వదిలేట్టుగా లేదు. కెనడాను కూడా ఇలాగే బెదరించాడు. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదం ముదరితే మళ్లీ బ్రిటిష్ తరహా సామ్రాజ్యం అమెరికా ప్రారంభిస్తుందా అన్న ఆందోళన కలుగుతోంది.

## వైసీపీ ఎమ్మెల్యేల జీతాలు.. ఎథిక్స్ కమిటీలో ఇంట్రెస్టింగ్ టాపిక్

అమరావతి,**జనవరి 7 ఆంధ్ర ప్రగతి**
ఏపీలో అధికార, విపక్షల మధ్య రాజకీయాలు మరోసారి వేడెక్కేలా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా వైసీపీ ఎమ్మెల్యేల జీతభత్యాల విషయంలో పెద్ద రగడ జరిగే అవకాశాలు ఉన్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది జీతాలు తీసుకోవడాన్ని కూటమి నేతలు తప్పుపడుతున్నారు. ఈ విషయంలో వైసీపీ ఎమ్మెల్యేల నైతికతను ప్రశ్నిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గతంలో సీరియస్ కామెంట్లు చేశారు. అంతేకాకుండా ఈ విషయాన్ని అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఇప్పటికే ఒకసారి సమావేశమై చర్చించిన ఎథిక్స్ కమిటీ సభ్యులు బుధవారం మరోసారి సమావేశమయ్యారని కథనాలు వస్తున్నాయి.
వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తప్పిస్తే, మిగిలిన 10 మంది ఎమ్మెల్యేలు సభకు హాజరుకాకుండా జీతాలు తీసుకుంటున్నారని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ విషయమై అసెంబ్లీలోనే గతంలో మాట్లాడుతూ వైసీపీ సభ్యులు సభకు రాకుండా, దొంగచాటుగా హాజరు పట్టికలో సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని ఆరోపించారు. ఉద్యోగాలు చేయని



ప్రభుత్వ అధికారులు జీతాలు చెల్లిస్తామా? ఎవరైనా విధులకు హాజరు కాకపోతే జీతాలు ఆపేస్తాం కదా? మరి అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలు జీతాలు ఎలా తీసుకుంటారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు గతంలో ప్రశ్నించారు.
అంతేకాకుండా ఈ విషయాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని ఎథిక్స్ కమిటీకి ఆదేశించారు. దీంతో వైసీపీ సభ్యుల సంతకాలను ఎథిక్స్ కమిటీ పరిశీలించిందని తాజాగా ప్రచారం జరుగుతోంది. మొత్తం పది మంది సభ్యుల్లో ఆరుగురు ఎమ్మెల్యేల తీరుపై చర్చించినట్లు చెబుతున్నారు. దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడికి నివేదిక సమర్పిస్తారని అంటున్నారు. సభకు హాజరుకాకుండా ఎమ్మెల్యేలు జీతాలు తీసుకోవచ్చా? ఎమ్మెల్యేలకు జీతాలు నిలిపివేసే అధికారం ఉందా? ఉంటే ఎవరికి ఉంది? ఎలా నిలిపివేయాలన్న అంశాలను ఎథిక్స్ కమిటీ పరిశీలించినట్లుగా చెబుతున్నారు.
ఎథిక్స్ కమిటీ సిఫార్సులతో స్పీకర్ ఆదేశాల ప్రకారం ఎమ్మెల్యే జీతాల చెల్లింపు నిలుపుదల చేస్తే రాజకీయ వివాదం చెలరేగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఈ విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దేశ రాజకీయాలను ప్రభావితం చేయొచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే సభకు హాజరుకాని ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేస్తామని కూటమి ప్రభుత్వం గతంలో హెచ్చరికలు జారీ చేసింది. వరుసగా 60 రోజుల పాటు అసెంబ్లీకి డుమ్మా కొడితే సభ్యుల సభ్యత్వం ఆటోమెటిక్ గా రద్దు అవుతుందని నిబంధనలు ఉన్నాయని ప్రభుత్వం వాదిస్తోంది. అయితే తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే అసెంబ్లీకి రామని తెగేసి చెబుతున్న వైసీపీ.. అనర్హత వేటు ఎలా వేస్తారో చూస్తామంటూ సవాల్ విసిరింది. ఈ నేపథ్యంలో తాజాగా ఎథిక్స్ కమిటీ సమావేశంపైనా వైసీపీ స్పందన ఎలా ఉంటుందనేది ఉత్కంఠ రేపుతోంది.

## ఫిబ్రవరి1న బడ్జెట్‌పై సందిగ్ధం

### ఆదివారం కావడంతో కొంత చర్చ

### త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం

న్యూఢిల్లీ,**జనవరి 7 ఆంధ్ర ప్రగతి** : పార్లమెంట్ బడ్జె సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి1న ప్రవేశ పెడతారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం రావడంతో అదే రోజు ప్రవేశపెడతారా? అనే చర్చ జరుగుతోంది. అలా కానట్లయితే 2న ప్రవేశ పెట్టే అవకాశం కూడా ఉంటుంది. అయితే దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తేమీ కాదు. తొలిసారిగా 2016లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్‌ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లోనూబడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టారు. 2020లో కరోనా సమయంలోనూ, అంతకు ముందు 2012 మే 13న ఆదివారం పార్లమెంట్ సమావేశం జరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు. గతంలో కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరిరోజున సమర్పించేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద పక్రియ ఆలస్యమయ్యేది. దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ప్రభుత్వ ఖర్చుల కోసం కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను ఉపసంహరించు కునేందుకు వీలుగా పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్'ను ఆమోదిం చాల్సి వచ్చేది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు శాఖాపరమైన డిమాండ్లను వివరంగా పరిశీలించిన తరువాత, మిగిలిన సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ఆమెదించే వారు. ఇది తీవ్ర జాప్యాలకు దారితీస్తుండ టంతో.. దీన్ని నివారించేందుకు 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే అంటే మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద పక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది. ఈక ÷-రమంలో ఈ యేడాది కూడా ఫిబ్రవరి 1ననే బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అభ్యంతరం ఉండకపోవచ్చు. ఇకపోతే ఇప్పటికే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడస్జెట్ కసరత్తు మొదలు పెట్టారు. వివిధ శాఖలనుంచి నివేదికలు తెప్పించుకున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### నవీన్ రావు తండ్రికి సిట్ నోటీసులు

హైదరాబాద్,**జనవరి 7 ఆంధ్ర ప్రగతి** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండల్ రావుకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అంతేకాదు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొడుకు సందీప్ రావుకు కూడా నోటీసులు ఇచ్చారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు జూబ్లీహిల్స్ పీఎస్‌కి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ నవీన్ రావును సిట్ అధికారులు విచారించారు. దాదాపు 9 గంటల పాటు విచారణ సాగింది. ఉదయం 11 గంటలకు మొదలైన విచారణ రాత్రి 8 గంటల వరకు సాగింది. బీఆర్ఎస్ పెద్దలతో ఉన్న ఆర్థిక సంబంధాల గురించి నవీన్ రావును అధికారులు విచారించినట్లు సమాచారం. విచారణ అనంతరం నవీన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో విచారణకు హాజరయ్యానని, అప్పట్లో మూడు గంటల పాటు అధికారులు తనను విచారించారని చెప్పారు. అప్పుడు చెప్పిన విషయాలనే ఇప్పుడు కూడా చెప్పానని అన్నారు. విచారణకు సహకరించానని, మళ్లీ పిలిచినా కూడా వస్తానని స్పష్టం చేశారు.

## తమిళనాట మారుతున్న సమీకరణాలు

### అన్నా డిఎంకె కూటమిలోకి పిఎంకె

చెన్నై,**జనవరి 7 ఆంధ్ర ప్రగతి** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నాడీఎంకే, బీజేపీ కూటమి తో పట్టలి మక్కల్ కట్టి పిఎంకె చేతులు కలిపింది. పీఎంకే అధ్యక్షుడు అంబుమణి రామదాస్ తమిళనాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామిని కలుసుకుని ఎన్డీయే కూటమిలో చేరుతున్నట్టు ప్రకటించారు. అంబుమణి రామదాస్‌తో కలిసి పళనిస్వామి మీడియాతో మాట్లాడుతూ, పీఎంకే చేరికతో తమ కూటమి మరింత బలపడిందని, మరి కొన్ని పార్టీలు కూడా తమతో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయన చెప్పారు. తమది 'విక్టరీ అలయెన్స్' అని ప్రకటించారు. అన్నాడీఎంకే నాయకత్వంలో ఎన్డీయేలో చేరేందుకు పీఎంకే చేతులు కలిపినట్టు అంబుమణి రామదాస్ తెలిపారు. మహిళల భద్రత, రైతులు, నిరుద్యోగం వంటి అంశాల్లో అధికార డీఎంకేపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, డీఎంకేను గద్దె దించడమే లక్ష్యంగా తాము పనిచేస్తామని చెప్పారు. భారీ మెజారిటీతో గెలిచి అన్నాడీఎంకే నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ ఏడాది ప్రథమార్ధంలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## నిర్మలా సీతారామన్ పేరిట నకిలీ పెట్టుబడి వీడియోలు..

### స్పందించిన ఫ్యాక్ట్ చెక్ విభాగం

**ఆర్థిక మంత్రి పేరిట వైరల్ అవుతున్న పెట్టుబడి వీడియోలు నకిలీవని వెల్లడి**
**ఎలాంటి పెట్టుబడి పథకాలను ప్రోత్సహించడం లేదని స్పష్టీకరణ**
**నిజానిజాలు ధృవీకరించుకోవాలని సూచన**




న్యూఢిల్లీ,**జనవరి 7 ఆంధ్ర ప్రగతి**
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేరుతో కొన్ని నకిలీ పెట్టుబడి వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ విషయంపై ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో యొక్క ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. నిర్మలా సీతారామన్ కొన్ని పెట్టుబడి పథకాలకు ప్రచారం చేస్తున్నట్లుగా వైరల్ అవుతున్న వీడియోలు వాస్తవం కాదని తెలిపింది.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ వీడియోలు నకిలీవని, కేంద్ర ప్రభుత్వం కానీ, ఆర్థిక మంత్రి కానీ ఎలాంటి పెట్టుబడి పథకాలను ప్రోత్సహించడం లేదని పేర్కొంది. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కోసం అధికారిక పోర్టల్స్, ఆర్బీఐ, సెబీ వంటి నియంత్రణ సంస్థల ద్వారా ధృవీకరించుకోవాలని సూచించింది.నిర్మలా సీతారామన్ పెట్టుబడి సూచనలు చేస్తున్నట్లుగా కనిపించే లింక్స్‌ను క్లిక్ చేసే ముందు వాటిని పరిశీలించాలని సూచించింది. ఎవరితోనూ వ్యక్తిగత వివరాలు, ఓటీపీ, బ్యాంకింగ్ సంబంధిత సమాచారాన్ని పంచుకోవద్దని ప్రజలను హెచ్చరించింది.

## చంద్రబాబు సహనం..

### ఏపీకి మంచిదే ..!

అమరావతి,**జనవరి 7 ఆంధ్ర ప్రగతి**
రెండు కీలక విషయాల్లో కొర్రీలు పెడుతున్న తెలంగాణ ప్రభుత్వం వ్యవహారంపై ఏపీ సీఎం చంద్రబాబు చాలా సంయమనం పాటిస్తున్నారన్నది విశ్లేషకులు చెబుతున్న మాట. ఈ సహనాన్ని కొందరు తెలంగాణ వాదులు.. వేరే రూపంలో అర్థం చేసుకుంటున్నారని కూడా చెబుతున్నారు. కానీ.. ఇలాంటి ఆలోచనలు సరికావని అంటున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పరిస్థితిని కాచి వడబోసిన చంద్రబాబుకు.. ఎక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో తెలుసునని.. అందుకే ఆయన సహనం వహిస్తున్నారని చెబుతున్నారు. ాశ్రీంశీ =ఖ్రుం - వైసీపీ ఎమ్మెల్యేల జీతాలు.. ఎథిక్స్ కమిటీలో ఇంట్రెస్టింగ్ టాపిక్ 1)



జలాల సమస్య: ఈ సమస్య తెలంగాణ ఆవిర్భావానికి ముందు నుంచి కూడా ఇరు రాష్ట్రాల మధ్య వివాదంగా ఉంది. అప్పట్లోనే పోలవరాన్ని అడ్డుకుంటూ.. తెలంగాణ వాదులు ప్రకటనలు గుప్పించారు. ఇప్పటికీ బీఆర్ఎస్ మాజీ నాయకురాలు కవిత దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగులో ఉండడం గమనార్హం. అయినప్పటికీ.. చంద్రబాబు సహనంతోనే ముందుకు సాగుతున్నారు. ఇప్పుడు చేపడుతున్న పోలవరం-నల్లమల సాగర్ విషయంలోనూ ఆయన చెబుతున్నది మంచిదేనన్న అభిప్రాయం ఉంది. వృథాగా పోతున్న గోదావరి జలాలను ఒడిసి పట్టుకుని ఏపీ, తెలంగాణకు కూడా మేలు జరిగేలా వినియోగించుకుందామన్న చంద్రబాబు దూరదృష్టితో కూడిన ఆలోచనను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు చేయలేకపోతోందన్నది కీలకం. పైగా.. దీని వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టం వాటిల్లదన్న నిపుణుల సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదు. అయినప్పటికీ.. సహనంతోనే సమస్యలను పరిష్కరించుకు నేందుకు చంద్రబాబు ప్రాధాన్యం ఇస్తున్నారు! 2) రేవంత్ వ్యవహారం: మంచో చెడో తెలియదు కానీ... రేవంత్ వల్ల చంద్రబాబు రెండు సార్లు ఇరుకున పడ్డారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారంలో ముందు వెనుక ఆలోచన లేకుండానే.. రేవంత్ రెడ్డి సొమ్ములు ఇస్తూ.. వీడియో కెమెరాలకు చిక్కారు. దీనివల్ల చంద్రబాబు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు పోలవరం-బనకచర్ల వ్యవహారంలోనూ ఆయన అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు.. నాలుగు గోడల మధ్య జరిగిన సంగతులను బయట పెట్టడం ఎంత వరకు సబబు అనేది కీలక ప్రశ్న. ఏదైనా ఉంటే.. అదే నాలుగు గోడల మధ్య తేల్చుకుని ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 'మన శంకరవరప్రసాద్ గారు' సందడి షురూ..

## భారీ ధరకు తొలి టికెట్ కొన్న అభిమాని

మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో చిరంజీవి సరసన నయనతార కథనాయికగా నటించారు. సినిమా విడుదలకు కొన్ని రోజులే ఉండటంతో ఇప్పటికే ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. చాలా చోట్ల టికెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి.

ఈ క్రమంలో, కోనసీమ జిల్లా అమలాపురంలోని వెంకటరమణ థియేటర్‌లో జరిగిన ఒక ప్రత్యేక ఈవెంట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. చిరంజీవి యువత అభిమాన సంఘం ఆధ్వర్యంలో ప్రీమియర్ షో మొదటి టికెట్ కోసం వేలం నిర్వహించారు. ఈ వేలంలో మెగా అభిమాని, జిల్లా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బారావు పాల్గొని, ప్రీమియర్ షో మొదటి టికెట్‌ను ఏకంగా 1.11 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వచ్చిన మొత్తాన్ని చిరంజీవి చారిటబుల్ ట్రస్టుకు అందజేస్తామని అభిమాన సంఘం నాయకులు తెలిపారు. తనకు తొలి టికెట్ దక్కడంపై సుబ్బారావు సంతోషం వ్యక్తం చేశారు.



ఇక సినిమా విషయానికి వస్తే, చిరంజీవి ఉ అనిల్ రావిపూడి కాంబినేషన్ కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రోమోలు, పాటలు, ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. సినిమాపై హైప్ రోజురోజుకూ పెరిగిపోతోంది. సినిమాకి సెన్సార్ నుంచి యూ/ఏ సర్టిఫికెట్ దక్కింది. మొత్తం నిడివి 2 గంటల 42 నిమిషాలు. ఈ చిత్రంలో విక్టరీ వెంకటేశ్ ఒక గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మాణంలో తెరకెక్కిన ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. ఈ రోజు సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్ జరగనుండటంతో ఇప్పటికే అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు.

# సంక్రాంతి సినిమాల నిర్మాతలకు హైకోర్టులో ఊరట

## టికెట్ రేట్ల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశం

**'రాజాసాబ్, 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రాలకు మేలు**

**సింగిల్ బెంచ్ తీర్పు ఈ చిత్రాలకు వర్తించదని స్పష్టం చేసిన కోర్టు**



సంక్రాంతి బరిలో నిలిచిన 'ది రాజాసాబ్, 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రాల నిర్మాతలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. టికెట్ రేట్ల పెంపుదలపై నిర్మాతలు చేసుకున్న వినతిని పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శిని హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశించింది.ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో 'ది రాజాసాబ్ జనవరి 9న, చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోల కోసం నిర్మాతలు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుని, హైకోర్టును ఆశ్రయించారు.

దీనిపై విచారణ జరిపిన డివిజన్ బెంచ్, టికెట్ రేట్ల పెంపును నిరాకరిస్తూ గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు 'పుష్ప-2', 'ఓజీ', 'అఖండఅబశ్రీశ్రీ2', 'గేమ్ ఛేంజఅబశ్రీశ్రీర్' వంటి చిత్రాలకు మాత్రమే వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఈ రెండు సంక్రాంతి చిత్రాలకు ఆ తీర్పు వర్తించదని తేల్చిచెప్పడంతో నిర్మాతలకు ఊరఅబశ్రీశ్రీట లఅబశ్రీశ్రీభించినఅబశ్రీశ్రీట్లైంది.

# మా ఇంటి బంగారంతో సమంత




సమంత అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. దర్శకురాలు మినహా ఇప్పటివరకూ ఎవరూ ఈ సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్‌ను సామ్ షేర్ చేశారు. ఈ సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్న సమంత .. ఆసక్తికర క్యాప్షన్ పెట్టారు. 'మీరు చూస్తా ఉండండి..

మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది అంటూ రాశారు. జనవరి 9న ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో అభిమానులు సంబర పడుతున్నారు. 'క్వీన్ ఈజ్ బ్యాక్' అని కామెంట్స్ చేస్తున్నారు.

'ఓ బేబీ' తర్వాత సమంత దర్శకురాలు నందిని రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. గతేడాది అక్టోబర్ 2న దీని షూటింగ్‌ను ప్రారంభించారు. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత నిర్మిస్తున్న రెండో చిత్రమిది. దర్శకుడు రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరి సహ నిర్మాతలు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు సమాచారం. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు. దీనితో పాటు సమంత ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' లో నటిస్తున్నారు. దర్శకద్వయం రాజ్, డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, అలీ ఫజల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా ఇది రూపొందుతోంది.

-------

# శీతాకాలంలో గ్లామర్ తో హీట్ పుట్టిస్తున్న నభా నటేష్!

కార్తికేయ 2 సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న నిఖిల్ సిద్ధార్థ్ ఆ తర్వాత అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే చిత్రం చేసి ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేదు. ఆ తర్వాత స్వయంభు మూవీని ప్రకటించారు. వాస్తవానికి గత ఏడాది ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల విడుదలకు నోచుకోలేదు. పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీగా వస్తున్న ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. సంయుక్త మీనన్ తో పాటు ప్రముఖ బ్యూటీ నభా నటేష్ కూడా హీరోయిన్గా నటిస్తోంది. 2026 ఫిబ్రవరి 13న విడుదల కాబోతోంది. తెలుగు , తమిళ్ , కన్నడ, హిందీ, మలయాళం భాషల్లో విడుదల కానున్న నేపథ్యంలో అటు టీజర్లు, మేకింగ్ వీడియోలు ఇప్పటికే యూట్యూబ్లో అందుబాటులోకి వచ్చి ఆడియన్స్ కి సినిమాపై అంచనాలు పెంచేసాయి. ఇందులో నిఖిల్ ఒక యోధుడిగా కనిపిస్తున్నారు. ఇటు విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో అటు నభా నటేష్ కూడా సోషల్ మీడియా వేదికగా గ్లామర్ ను వలకబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకోవడమే కాకుండా తన సినిమాపై అంచనాలు పెంచే ప్రయత్నం చేస్తోంది అని నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా తాజాగా శీతాకాలంలో హీట్ పుట్టిస్తూ అందాలను ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేసింది ఈ ముద్దుగుమ్మ తాజాగా నభా నటేష్ షేర్ చేసిన ఫోటోలలో బ్లేజర్ ధరించిన ఈమె గమ్ బూట్స్ తో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసింది. కారులో స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిస్తూ.. తన ఫేస్ ఎక్స్ప్రెషన్స్ తో అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేసింది. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఈ ఫోటోలకు ఫాలోవర్స్ పిచ్చెక్కిపోతున్నారు. ముఖ్యంగా హార్ట్, ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తూ ఆమెపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు. చాలా రోజుల తర్వాత గ్లామర్ వలకబోస్తూ షేర్ చేసిన ఫోటోలకి కొంతమంది వింటేజ్ వైబ్స్ అని కామెంట్లు చేస్తే.. మరి కొంతమంది లేడీ సూపర్ స్టార్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇలా ఎవరికి వారు తమ అభిప్రాయాలను కామెంట్ రూపంలో తెలియజేస్తూ కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. మొత్తానికి నభా నటేష్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ హల్చల్ చేస్తున్నాయి.



# మరో అద్భుతానికి తెరలేపనున్న రిషబ్‌శెట్టి!

:

కాంతార- మూవీతో సైలెంట్‌గా బరిలోకి దిగి కన్నడతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, హిందీ ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరిచిన హీరో రిషబ్ శెట్టి. విలన్‌గా కెరీర్ ప్రారంభించిన రిషబ్ అనూహ్యంగా -కాంతార- మూవీతో పాన్ ఇండియా స్టార్‌ల జాబితాలో చేరిన విషయం తెలిసిందే. కేవలం మౌత్ టాక్‌తో ఐదు భాషల్లోనూ ఈ సినిమాతో సంచలన విజయాన్ని సొంత చేసుకున్నాడు. హీరోగా, దర్శకుడిగా ప్రశంసలు, జాతీయ స్థాయిలో అవార్డుల్ని సైతం దక్కించుకుని కన్నడ నాట మోస్ట్ వాంటెడ్ స్టార్‌గా మారాడు. ఫస్ట్ మూవీగా మరో ఘనత గత ఏడాది దీనికి ప్రీక్వెల్‌గా రూపొందిన -కాంతార చాప్టర్ 1-తోనూ అంతకు మించిన బ్లాక్ బస్టర్‌ని సొంతం చేసుకుని దేశ వ్యాప్తంగా ప్రేక్షకులతో పాటు మేకర్స్‌ని ఆశ్చర్యపరిచాడు. ప్రస్తుతం పాన్ ఇండియా సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తున్న రిషబ్ శెట్టి ..ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా రూపొందుతున్న -జై హనుమాన్-లో టైటిల్ క్యారెక్టర్ పోషిస్తున్నాడు. ఇందులో లార్డ్ హనుమాన్‌గా కనిపించి సర్‌ప్రైజ్ చేయబోతున్నాడు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. చాశ్రీంశీ =ఘుమ - రహస్యంగా నిశ్చితార్థం.. పెళ్లి మాత్రం ధూమ్ ధామ్.. ఇక హిందీలో -ది ప్రైడ్ ఆఫ్ భారత్ ఛత్రపతి మహారాజ్-తో పాటు మరో రెండు మూడు క్రేజీ ప్రాజెక్ట్‌లకు రెడీ అవుతున్నాడు. అయితే -కాంతార-తో అద్భుతాన్ని సృష్టించిన రిషబ్‌శెట్టి త్వరలో మరో అద్భుతానికి తెరలేపనున్నాడని తెలుస్తోంది. మలయాళ ఫేమస్ రచయిత, స్క్రీన్‌ప్లే రైటర్ ఎంటీ. వాసుదేవన్ నాయర్ రచించిన పాపులర్ నవల -రండమూళం- ఆధారంగా సినిమా చేయడానికి రెడీ అవుతున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. -రంగమూళం- మహాభారతాన్ని ఆధారం చేసుకుని భీముని నేపథ్యంలో సాగుతుంది దీంతో ఇదే కథని తెరపైకి తీసుకురావాలనే ప్లాన్‌లో రిషబ్ ఉన్నట్టుగా ఇన్ సైడ్ టాక్ వినిపిస్తోంది.



# వాలంటైన్స్ డే రోజు కపుల్ ఫ్రెండ్లీ మూవీ రిలీజ్

టాలీవుడ్ యాక్టర్ సంతోష్ శోభన్ హీరో గా నటిస్తున్న చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ'. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్‌బ్యానర్‌పై తెరకెక్కుతోంది. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ అందిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ మూవీని వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. సన్‌లైట్‌లో హీరోహీరోయిన్లు రొమాంటిక్ మూడ్‌లో ఉన్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి అజయ్ కుమార్ రాజు పీ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్ మిడిల్ క్లాస్ కష్టాల నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. టీజర్‌లో నెల్లూరు కుర్రాడైన శివ (సంతోష్ శోభన్) ఇంటీరియర్ డిజైనింగ్ చేస్తూ, సరైన ఉద్యోగం లేక చెన్నైలో కష్టాలు పడుతుంటాడు. ఖర్చుల కోసం బైక్ పూలింగ్(రాపిడో లాంటివి) చేస్తుంటాడు. ఈ క్రమంలోనే ప్రీతి (మానస వారణాసి) అతని బైక్‌లో ప్రయాణిస్తుంది

